

# హైదరాబాద్ వార్త

# పెండింగ్ ట్రాఫిక్ చలాన్ల రాయితీని సద్వినియోగం చేసుకోండి

చిక్కడపల్లి, డిసెంబరు 27 ప్రభాతవార్త: మెగా లోక్‌అదాలత్‌లో భాగంగా వాహనాలకు మోటారు వాహనచట్టం-1988 కింద విధించిన ట్రాఫిక్ ఛలాన్‌లపై ప్రభుత్వం భారీగా డిస్కౌంట్ ప్రకటించడం జరిగిందని, ఈ అవకాశాన్ని అర్హులైన వారు సద్వినియోగం చేసుకోవాలని చిక్కడపల్లి పోలీసుస్టేషన్ ఇన్‌స్పెక్టర్ ఏరుకొండ సీతయ్య కోరారు. ద్విచక్రవాహనాలు, ఆటోలపై 80శాతం, ఆర్టీసి బస్సులపై 90శాతం, కార్లు, తేలికపాటి మోటారు వాహనాలు, హెవీ వెహికిల్స్‌పై 60శాతం రాయితీ కల్పిస్తున్నట్లు వివరించారు. ఈ రాయితీ మంగళవారం 2023 నుంచి 2024 జనవరి 10వ తేదీ వరకు అమలులో ఉండనుందని, ఈ రాయితీతో వాహనదారులు పెద్దఎత్తున తమ పెండింగ్ చలాన్లను చెల్లించే అవకాశాలున్నాయని వివరించాడు. వాహన యజమానులు నిర్దేశించిన తేదీలోగా సద్వినియోగం చేసుకోవాలని కోరారు.



## ఎన్‌సీసీ క్యాంపులను యువత సద్వినియోగం చేసుకోవాలి

**కమాండింగ్ ఆఫీసర్ కల్నల్ ప్రదీప్‌కుమార్**

బేగంపేట డిసెంబరు 27,ప్రభాతవార్త : విధ్యార్థులు మానసిక వత్తిడికి గురికాకుండా ఉండాలంటే కొన్ని మెళుకువలను పాటించాలని కమాండింగ్ ఆఫీసర్ కల్నల్ ప్రదీప్‌కుమార్ పిలుపు నిచ్చారు.సికింద్రాబాద్ బైసన్ ట్రైనింగ్ గ్రౌండ్ లో ఎన్‌సీసీ యాన్యువల్ ట్రైనింగ్ ముగింపు సందర్భంగా ఆయన మాట్లాడారు. ఈ నెల 18న ప్రారంభమైన ఎన్‌సీసీ యాన్యువల్ ట్రైనింగ్ లో క్యాడెట్‌లు వివిధ సైనిక అంశాలతో కూడిన శిక్షణ పొందుతున్నారు.ఈ శిక్షణతో పాటు ఆయుధ శిక్షణ,మ్యాప్ పఠనం,ఫీల్డ్ క్రాఫ్ట్,యుద్ధ క్రాఫ్ట్ మరియూ నాయకత్వం,క్యాంప్ నిర్వహణలో క్యాడెట్‌లు మార్చింగ్ డ్రిల్స్,సాంస్కృతిక కార్యక్రమాలు, టెంట్ పిచింగ్,మిలటరీ హిస్టరీ,సైబర్ సెక్యూరిటీ,డిజాస్టర్ మేనేజ్ మెంట్ ,వివిధ విషయాలపై లెక్చర్, ప్రదర్శనలు,క్రీడా పోటీలు వంటి ఎన్నో కార్యక్రమాల గురించి తెల్సుకున్నారు.ఈ శిక్షణ శిభిరం బుధవారంతో పూర్తయింది.ఈ సందర్భంగా ఎన్‌సీసీ క్యాడెట్లకు పలు రకాలైన శిక్షణ ఇచ్చినట్లు తెలియజేసారు. మానసిక వత్తిడి ని తట్టుకోవడం పై మెళుకువలు,వేస్ట్ రీ సైక్లింగ్ మెళుకువలు,అడ్వెంచర్ యాక్టివిటీస్,కెరీర్ కౌన్సిలింగ్ వంటి వివిధ రకాలైన అంశాలపై ఎన్‌సీసీ గర్ల్స్ క్యాడెట్లకు శిక్షణను ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఎన్‌సీసీ ఆఫీసర్లు, క్యాడెట్లు,మిలటరీ అధికారులు,సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## బీదర్‌కు తరలిస్తున్న 80 కేజీల గంజాయి స్వాధీనం

**ఇద్దరు వ్యక్తులు అరెస్ట్**



పోలీసులు స్వాధీనం చేసుకున్న 80 కేజీల గంజాయి

మైలార్‌దేవ్‌పల్లి, డిసెంబరు 27 ప్రభాతవార్త : విశాఖపట్నం నుంచి రాజేంద్రనగర్ మీదుగా బీదర్‌కు అక్రమంగా 80 కిలోల గంజాయిని కారులో తరలిస్తున్న ఇద్దరు వ్యక్తులను రాజేంద్రనగర్ పోలీసులు అరెస్ట్ చేశారు.నింధితులు వద్ద నుంచి 80 కేజీల గంజాయిని స్వాధీనం చేసకున్నారు.రాజేంద్రనగర్ పోలీసుల కథనం ప్రకారం.. బీదర్‌కు చెందిన అనిల్ బిరాద్ (30) ఇసామియా బజార్‌లో నివాసం ఉంటున్నాడు. మరో బీదర్ వాసి మాధవ్ ఇన్సూరే (25) గచ్చిబౌలిలో ఉంటూ పని చేస్తున్నాడు.వీరిద్దరు సునాయాసంగా డబ్బులు సంపాదించాలనే ఉద్దేశ్యంతో ఆంధ్రప్రదేశ్‌లోని విశాఖపట్నంలో 80 కేజీల గంజాయిని ఖరీదు చేశారు.గుట్టు చప్పుడు కాకుండ కారులో గంజాయిని పెట్టుకుని రాజేంద్రనగర్‌లోని ఓఆర్ఆర్ మీదుగా బీదర్‌కు అక్రమంగా తరలిస్తున్నారు. సమాచారం అందుకున్న రాజేంద్రనగర్ ఓఎస్‌టి. రాజేంద్రనగర్ పోలీసులు కలిసి అక్రమంగా గంజాయి తరలిస్తున్న అనిల్ బిరాద్,మాధవ్ ఇన్సూరేలను అదుపులోకీ తీసుకున్నారు. నిందితుల వద్ద నుంచి 80 కేజీల గంజాయిని పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. ఈ కేసును రాజేంద్రనగర్ పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

**పాతబస్తీలో గంజాయి**
**తరలిస్తున్న ఇద్దరు ఆటోడ్రైవర్లు అరెస్టు**
**5 కేజీల 900 గ్రాముల**
**గంజాయిని స్వాధీనం చేసుకున్న పోలీసులు**

పాతబస్తీ గంజాయి ప్యాకెట్లు విక్రయించటానికి ప్రయత్నించిన ఇద్దరు ఆటో డ్రైవర్లను మొగల్‌పుర పోలీసులు బుధవారం అరెస్ట్ చేశారు.వారి వద్ద నుంచి ఐదు కిలోల 900 గ్రామలు గంజాయిని స్వాధీనం చేసుకున్నారు.పోలీసుల కధనం ప్రకారం... జుమ్మెరాత్ బజార్‌కు చెందిన వినోదస్ సింగ్ (46) సీలేరులో శ్రీనివాస్ అనే వ్యక్తి వద్ద గంజాయిని ఖరీదు చేసి నగరానికి తీసుకు వచ్చాడు.వినోద్ వద్ద షహీన్‌నగర్‌కు చెందిన ఆటో డ్రైవరైన మహ్మద్ జావిద్ (51) గంజాయిని కొనుగోలు చేశారు.మొగల్‌పుర పోలీస్ స్టేషన్ పరి ధిలోని క్ష హోటల్ చౌరాస్తా వద్ద మహ్మద్ జావిద్ గంజాయి ప్యాకెట్లను విక్రయించటానికి ప్రయత్నిస్తున్న సమయంలో సౌత్‌జోన్ టాస్క్‌ఫోర్సు పోలీసులు,మొగల్‌పుర పోలీసులు కలిసి అదుపులోకి తీసుకున్నారు.ఇద్దరు ఆటో డ్రైవర్ల నుంచి పోలీసులు 5 కేజీల 900 గ్రాముల గంజాయిని స్వాధీనం చేసుకుని అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించారు.ఈ కేసును మొగల్‌పుర పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

## మెజిషియన్‌కు సెన్సార్‌బోర్డులో కీలక పదవి

చిక్కడపల్లి, డిసెంబరు 27 ప్రభాతవార్త: అంతర్జాతీయంగా పేరు ప్రఖ్యాతలను సంపాదించుకున్న ప్రముఖ మెజిషియన్ సామల వేణుకు అరుదైన గౌరవం దక్కింది. కేంద్ర చలనచిత్ర సెన్సార్‌బోర్డు సలహా ప్యానెల్ సభ్యుడిగా నియమిస్తూ కేంద్ర సమాచార ప్రసారమంత్రిత్వ శాఖ, సెంట్రల్ బోర్డు ఆఫ్ ఫిలిం సర్టిఫికేషన్ ప్రాంతీయ అధికారి షిఫాలి కుమారి ఆదేశాలను జారీ చేశారు.



చెలామణిలో నకిలీ.. మెడికల్ షాపుల్లో మార్కెట్ ముందుల విక్రయాలు జోరుగా సాగుతున్నాయి.వివిధ ప్రాంతాల్లో నాణ్యతా లోపంతో తయారు చేసిన వివిధ రకాల మందులను అమ్మేహోల్‌సేలర్లు అతితక్కువ ధరపై వీటిని రిటైలర్లకు సరఫరా చేస్తున్నారు. ఈమందుల ధరలు వారికి అసలు ధరకంటే 70శాతం నుంచి 50శాతం వరకు తక్కువతో సరఫరా అవుతాయి. వీటిని బ్రాండెడ్ మందుల ధరతో రోగులకు అంటగడుతున్నారు. ఈమందులనే డాక్టర్లు రాసేలా వారికి నజరానాలు అందిస్తున్నారు.

వాస్తవానికి మెడికల్ షాపులకు సరఫరా అయ్యే మందులలో కొన్ని ముఖ్యమైన ముందులు "షెడ్యూల్ హెచ్" హెచ్చరికలతో సరఫరా అవుతాయి. అలాంటి మందులను డాక్టర్ ప్రిస్క్రిప్షన్ ఉంటేనే విక్రయించాలి. ఈమేరకు రిజస్టర్ మెయింటెన్ చేస్తే కొనుగోలు చేసిన మందులు ప్రతిరోజూ రిజిష్టర్‌లో నమోదు చేయాల్సి ఉంటుంది. ఎలాంటి ప్రత్యేక రిజిస్టర్లు మెయింటెన్ చేయడంలేదు. కొన్ని మెడికల్‌షాపుల్లో రాత్రి షాపు మూసేముందు కొన్నిమందులకు సంబంధించి బిల్లులుకట్ చేస్తూ నిబంధనల నుంచి తప్పించుకుంటున్నారు.

# మెడి 'కిల్' షాపులు

- **పేరొకరిది.. షాప్ మరొకరిది**
- **అద్దె సర్టిఫికేట్లతో వ్యాపారం**
- **పరిజ్ఞానం లేనివారితో విక్రయం**
- **పట్టించుకోని "ప్రిస్క్రిప్షన్" నిబంధన**
- **పత్తాలేని డ్రగ్ ఇన్‌స్పెక్టర్లు**
- **మామూళ్ల మత్తులో ప్రజారోగ్యానికి తూట్లు**



హైదరాబాద్, డిసెంబర్ 27, ప్రభాతవార్త: ఇటీవల ఓమహిళ విపరీతమైన తలనొప్పితో రావడంతో మెడికల్ షాప్‌లో మాత్ర కొనుక్కుని వేసుకుంది. రెండుగంటల తర్వాత ఆమెకు వాంతులు కావడంతో అస్పత్రికి తరలించారు. సకాలంలో డాక్టర్ వద్దకు తీసుకపోవడంతో ప్రాణాపాయం నుంచి బయటపడింది. దీనికి షాపులో పనిచేసే వ్యక్తి బీఫార్మసీ చేసిన వ్యక్తి కాకపోవడం అవగాహన లేకపోవడం. గ్రేటర్‌లోని మెడికల్ షాపుల యజమానులు ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారు. ఓపక్క మందులదుకాణం, మరోపక్క క్లినిక్‌ను నడిపిస్తూ రెండు చేతులా సంపాదిస్తున్నారు.కార్పొరేట్ ఆస్పత్రికి వెళ్తే ఖర్చు ఎక్కువందని ఇక్కడికి వచ్చేపేద రోగులను అర్హతలేని వైద్యులతో పరీక్షలు నిర్వహిస్తూ వారి ఆరోగ్యంతో ఆటలాడుకుంటున్నారు. అద్దె సర్టిఫికేట్‌లతో లైసెన్స్ తెచ్చుకుని పరిజ్ఞానం లేని వ్యక్తులతో మందులు విక్రయం చేపడుతున్నారు. గ్రేటర్ హైదరాబాద్‌లో ఇలాంటి వందలసంఖ్యలో ఉన్నాయి. ముఖ్యంగా బస్తీలు, శివారు ప్రాంతాలలో విచ్చలవిడిగా నడుస్తున్నాయి. వైద్యుడి ప్రిస్కిప్షన్ ఉంటేనే మందులు అందించాలనే ప్రభుత్వ నిబంధన ఉన్నా దానినెవరూ పట్టించుకోవాడం లేదు. తమకున్న బాధను చెప్పి మందులడిగిన వారికి నకిలీవి అంటగడుతూ పెద్ద మొత్తంలో డబ్బులు దండుకుంటున్నారు. అలాగే జనరిక్ మందులపై సైతం ఎక్కువ ధరకు విక్రయిస్తూ అక్రమాలకు పాల్పడున్నారు. అగిడిన వారికి తప్ప రశీదులను కూడా ఎవరికీ ఇవ్వడం లేదు. వీటన్నిం టినిపట్టించుకోవాల్సిన డ్రగ్ ఇన్‌స్పెక్టర్లు పత్తా లేకుండా పోతున్నారు. మమూళ్ల మత్తులో జోగుతూ వీరు ప్రజారోగ్యానికి తూట్లు పొడుస్తున్నారనే ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి.

**పేరొకరిది.. షాప్ మరొకరిది..** మెడికల్ షాపు ఏర్పాటు చేయాలంటే ఫార్మసీ సర్టిఫికేట్ అవసరం ఉంటుంది. ఆసర్టిఫికేట్ ఆధారంగా అధికారులు లైసెన్స్ జారీ చేస్తారు. వైద్యం వ్యాపారంగా మారిన క్రమంలో కొంతమంది ఫార్మసీ చేసి ఉన్నత చదువులు చదివేవారికి సంబంధించి ఫార్మసీ సర్టిఫికేట్లను అద్దెరూపేణ తీసుకుని లైసెన్స్ కోసం దరఖాస్తు చేసుకుంటున్నారు. సర్టిఫికేట్‌లో ఉన్న పేరుతోనే లైసెన్స్ మంజూరవుతుంది. సదరు ఫార్మాసిస్టు షాపులో తప్పనిసరిగా ఉండి మందులు విక్రయించాల్సి ఉంటుంది. కానీ నగరంలోని చాలాషాపుల్లో అవగాహన లేనివారితో మందులను విక్రయిస్తున్నారు.

**తూతూమంత్రంగా తనిఖీలు..** నిత్యం మెడికల్ షాపులను తనిఖీలు చేయాల్సిన ఔషధ నియంత్రణశాఖ అధికారులు,యేడాదికి ఒక్కసారికూడా తనిఖీ చేయడం లేదు. ప్రతి మూడు నెలలకోసారి,ఆరునెలలకు, ఏడాదికి మామూల్లు అందుతుండటంతో చూసీ చూడనట్లుగా వ్యవహరిస్తున్నారు. అన్ని సక్రమంగా ఉంటే అధికారులు మూమూళ్లు ఎందికిస్తున్నారని ప్రజలు ప్రశ్నిస్తున్నారు.

## ఆకట్టుకున్న స్వీట్ ఫెస్టివల్

**ఒకేవేదికపై 500 రకాల భారతీయ స్వీట్లు ప్రదర్శన**



హైదరాబాద్, డిసెంబరు 27,ప్రభాతవార్త: ఒకేవేదికపై దాదాపు 500లకుపైగా భారతీయ స్వీట్‌లను ప్రదర్శించి ఔరా అనిపించారు. హైదరాబాద్ బేగంపేట్ సమీపంలోని కలనరీ అకాడమీ ఆఫ్ ఇండియా క్రిస్మస్ వేడుకలను పురస్కరించుకుని భారీ స్థాయిలో స్వీట్స్‌ను తయారు చేసింది. ఇందులో కాశ్మీర్ నుంచి కన్యాకు మారి వరకు తూర్పు నుంచి పడమరక వరకు ఇలా ఒక్కో రాష్ట్రంలో ప్రముఖమైన స్వీట్‌ను ఏర్పాటు చేశారు. ఇండియా డెజర్ట్ పేరుతో ఏర్పాటు చేసిన స్వీట్స్ ఫెస్టివల్ వీక్షకులను ఆకట్టుకుంది. వీటిని తయారు చేసేందుకు స్వీట్‌షాపులు, విద్యార్థుల తల్లిదండ్రులు,నిపుణులు ఇలా అందరి సహకారం తీసుకున్నట్లు కలనరీ అకాడమీ ఆఫ్ ఇండియా చెఫ్ అక్షయ్ కులకర్ణి తెలిపారు. పూతరేకులు, మెడక్, బుడ్డికేబాల్, పేట, సోన్ పాప్టి మొదలైన సాంప్రదాయ స్వీట్స్‌ను తయారు చేసినట్లు ఆయన చెప్పారు. 350 మంది విద్యార్థులు ,పాకశాస్త్ర నిపుణులు 72గంటలపాటు శ్రమించి వీటిని తయార చేసినట్లు పేర్కొన్నారు. వివిధ రకాలైన వాటిని తయారు చేసి 6ప్రపంచ రికార్డులు సాధించామని.. ఇప్పుడు ఏడోసారి ప్రంచ రికార్డు ప్రయత్నం చేశామన్నారు. ఈకార్యక్ర మంలో కలనరీ అకాడమీ ఆఫ్ ఇండియా చైర్మన్ ,ప్రిన్సిపల్ ఎన్‌రావు, అకాడమీ ప్రిన్సిపల్ ఎన్ రావు, అకాడమీ చెఫ్ అక్షన్‌కులకర్ణి, అతిక్‌పటేల్ తదితరులు పాల్గొన్నారు.

## జిహెచ్‌ఎంసి సర్కిల్ 15లో ప్రజాపాలన దరఖాస్తుల స్వీకరణకు ఏర్పాట్లు

చిక్కడపల్లి, డిసెంబరు 27 ప్రభాతవార్త: ఈ నెల 28వ తేదీ నుంచి 2024 జనవరి 6వ తేదీ వరకు(ప్రభుత్వ సెలవు రోజులు మినహాయించి) స్వీకరించబోతున్నట్లు జిహెచ్‌ఎంసి సర్కిల్ 15 డిప్యూటీ కమిషనర్ డాక్టర్ తిప్పర్తి యాదయ్య వివరించారు. దరఖాస్తుల స్వీకరణకు మున్సిపల్, ఇతర శాఖ సిబ్బందితో కలిసి బృందాలుగా ఏర్పాటు చేయడం జరిగిందని, ఈ బృందం సభ్యులు ప్రతి రోజు ఉదయం 8 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు, తిరిగి మధ్యాహ్నం 2 గంటల నుంచి సాయంత్రం 6 గంటల వరకు అందుబాటులో ఉంటారని వెల్లడించారు. మున్సిపల్ పరిధిలోని అడిక్‌మెట్, ముషీరాబాద్, గాంధీనగర్, రామ్‌నగర్, విద్యానగర్, బోలక్‌పూర్, కవాడీగూడ డివిజన్‌లకు చెందిన స్థానిక కార్పొరేటర్ ఆధ్వర్యంలో వారికి కేటాయించిన ప్రదేశాలలో ప్రత్యేక కౌంటర్లను ఏర్పాటు చేసుకుని మహాలక్ష్మి పథకం, ఇందిరమ్మ ఇండ్లు, గృహజ్యోతి పథకం, చేయూత పథకం దరఖాస్తులను స్వీకరిస్తారని వివరించారు. అదనంగా మరో కౌంటర్‌ను సర్కిల్ కార్యాలయంలో ఏర్పాటు చేయడం జరిగిందని, ప్రజలు ప్రజాపాలన కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. వారం రోజుల పాటు వివిధ శాఖలకు చెందిన 181 మంది డీఈఈ స్థాయి నుంచి ఎస్‌హెచ్‌డబ్ల్యు అధికారులు, సిబ్బంది మొత్తం 161 ప్రదేశాలలోల ప్రజాపాలన కార్యక్రమంకొనసాగుతుందన్నారు.

# @102 చోరీలు

**బంగారం, విలువైన వస్తువులు స్వాధీనం ▼ పట్టుపడిన కేటుగాడు**



పోలీసులకు పట్టుబడిన చోరిలకు పాల్పడిన శంకర్ నాయక్

తార్నాక, డిసెంబర్ 27 ప్రభాతవార్త: చెడు అలవాట్లు..చెడు వ్యసనాలకు బానిసైన ఓ దొంగ వందకు పైగా చోరీలు చేసి జైలుకు వెళ్లాడు... అతనిపై పీడీ యాక్ట్ పెట్టిన అతనిలో మార్పురాలేదు. చివరకు 102 చోరీలు చేసి ఉస్మానియా యూనివర్సిటీ పోలీసులకు పట్టుబడ్డాడు. బుధవారం ఉస్మానియా యూనివర్సీటీ పిఎస్ ఆవరణలో ఏసీపీ సైదయ్య, ఇన్స్‌పెక్టర్ ఆంజనేయులు నిందితుడికి సంభించిన వివరాలను వెల్లడించారు. నాగర్ కర్నూల్ జిల్లా వీసన గండ్ల మండలం తుమ్ముకుంట గ్రామం నాగర్ల బండ తండాకు చెందిన రత్లావ్ శంకర్ నాయక్(28) గద్వాల్‌ల్లో బీఫార్మసీ చదువుతుండగా ఓ హత్యాయత్నం కేసులో 2012లో జైలుకు వెళ్లి వాచ్చాడు. జైలు నుంచి వచ్చిన శంకర్ నాయక్‌కు సిగరెట్లు, గంజాయి, వంటి వ్యసనాలకు అలవాటు పడి దొంగతనాలు చేయాలని నిర్ణయించుకున్నాడు. రెండు రాష్ట్రాల్లో ఎన్నో చోరిలు చేసి జైలుకు వెళ్లివచ్చాడు. రాజేష్ రెడ్డి, రంగారావు, లియాజ్ ఖాన్ తధితర పేర్లతో చలామణి అయ్యాడు, కాలనీలల్లో తాళాలు వేసి ఉన్న ఇండ్లను ఎంచుకుంటాడు. రాత్రి సమయాలల్లో చాకచక్యంగా రాడ్‌తో తాళాలు పగులగొట్టి ఇంట్లో ఉన్న బంగారు ఇతర విలువైన వస్తువులను అపహరించుకొని పారిపోతాడు. గత సంవత్సరం మేడిపల్లి పిఎస్ పరిధిలో చోరి చేసి పట్టుపడటంతో అతనిపై పీడీ యాక్ట్ వేశారు. మూడు నెలల క్రితం విడుధలైన శంకర్ నాయక్ తన వైఖరిని మార్చుకోక మరో సారి 8 చోరీలు చేశాడు. ఒ.యూ పీఎస్ హబ్సిగూడలో, ఉప్పల్ కుషాయిగూడ, జడ్చర్ల టౌన్, సంగారెడ్డి రూరల్, నాగర్ కర్నూల్ పీస్ పరిధిలల్లో దొంగతనాలకు పాల్పడ్డాడు. ఈ క్రమంలో హబ్సిగూడలో లగిశెట్టి రాజు ఇంటికి తాళాలు వేసి బయటకు వెళ్లాడు. ఇంట్లో 19.1 తులాల బంగారు ఆభరణాలు డబ్బులు చోరికి గురయ్యాయని ఫిర్యాదు అందుకున్న పోలీసులు కేసును సీరియస్‌గా తీసుకొని ధర్యాప్తును ప్రారంభించారు. ఎట్టకేలకు అమీర్‌పేటలో అనుమానాస్పద స్థితిలో తిరుగుతుండగా సీసీ టీవీ ఫుటేజీల సహాయంతో నిందితుడిని అరెస్టు చేశారు. కాగా దొంగతనం చేసిన చోటే అతను చోరి చేసిన వివరాలను ఓ పేపర్‌లో రాసి వెళ్తుతాడు. ఆ విషయాన్ని తన డైరీలో కూడా రాసుకుంటాడు. అతనిని నుంచి 20 తులాల బంగారు ఆభరణాలు, బైక్, మూడు సెల్ ఫోన్లను పోలీసులు స్వాదీనం చేసుకున్నారు. డిఐ శ్రీనివాసరావు, ఎస్సైయాసిన్ అలి, ఏఎస్సై ఈశ్వర్, కానిస్టేబుళ్లు ప్రభాకర్, శ్రీను, నరేష్, కృష్ణ తదితరులను డీసీపీ, ఏసీపీ అభినందించారు.

## సన్నాహక సమావేశంలో ప్రోటోకాల్ రగడ

**అంబర్‌పేట్‌లో బిఆర్‌ఎస్ -కాంగ్రెస్ నేతల మధ్య వివాదం**

**వేదిక ముందు నిరసన తెలిపిన ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్**



వేదిక ముందు నిరసన తెలుపుతున్న ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్

హైదరాబాద్, డిసెంబర్ 27,ప్రభాతవార్త: సన్నాహక సమావేశంలోనే ప్రోటోకాల్ రగడ ప్రారంభమైంది. బిఆర్‌ఎస్ వర్సెస్ కాంగ్రెస్ నేతల పంచాయితీ షురూ అయ్యింది. ప్రజాపాలన అభయహస్తం గ్యారెంటీలకు శ్రీకారం చుట్టిన కార్యక్రమానికి బుధవారం ఛేనంబర్ చౌరస్తాలోని ఓఫంక్షన్‌హాల్‌లో అధికార యంత్రాంగం సన్నాహక సమావేశం నిర్వహించారు. ఈకార్యక్రమానికి బిఆర్‌ఎస్ ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్‌తోపాటు బిఆర్‌ఎస్ ,బిజెపి కార్పొరేటర్లను అధికారులు ఆహ్వానించారు. ఈవిషయం తెలుసుకుని కాంగ్రెస్ పార్టీ మాజీ ఎంపి వి.హనుమంతరావుతోపాటు కాంగ్రెస్‌పార్టీ నుంచి పోటీ చేసిన రోహిన్‌రెడ్డి, మాజీ కార్పొరేటర్లు హాజరయ్యారు. అంతా వేదికపైకి చేరుకున్నారు. ప్రజాపాలన కార్యక్రమం విజయవంతం కోసం అధికారులు వివరించారు. అనంతరం ప్రజాప్రతినిధులు వేదికపై మాట్లాడాక కాంగ్రెస్ నేతలు సైతం మాట్లాడేందుకు యత్నించారు. దీంతో బిఆర్‌ఎస్ ప్రజా ప్రతినిధుల అభ్యంతరం తెలిపారు. ప్రోటోకాల్ ప్రకారం ప్రజాప్రతినిధులు కాకుండా సాధారణ నాయకులు ఎలా మాట్లాడుతారని ప్రశ్నించారు. దీంతో బిఆర్‌ఎస్, కాంగ్రెస్ నేతల మధ్య వాగ్వాదం తలెత్తింది.

**వేదిక కింద ఎమ్మెల్యే నిరసన..** కాంగ్రెస్ నేతలు పెద్దఎతునతన నినాదాలు చేసి వేదికపై మాట్లాడుతుండటంతో ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్ తన కార్పొరేటర్లు , నాయకులతో కలిసి వేదదిక ముందు నిరసనకు దిగారు. ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. అధికార యంత్రాంగం సాధారణ నాయకుడిని, మాజీ కార్పొరేటర్లు ఎలా వేదిక పంచుకోనిస్తారని ఆందోళన చేశారు. రంగంలోకి దిగిన పోలీసులు ఇరువర్గాలను సముదాయించారు. దీంతో ఎమ్మెల్యే వర్గం బయటకు వెళ్ళింది.

**ఇంకా గడీల పాలనే అనే భ్రమలో ఉన్నారు..** వివాదంలో మాజీ ఎంపి వి.హనుమంతరావు, కంటెస్టెడ్ ఎమ్మెల్యే రోహిన్‌రెడ్డి మాట్లాడుతూ బిఆర్‌ఎస్ ప్రజాప్రతినిధులు, నాయకులు, గడీలపాలన అనే భ్రమలో ఉన్నారని వాటి నుంచి బయటపడాలని హితువు పలికారు. బిఆర్‌ఎస్ పాలనలో ప్రజా కార్యక్రమం అయినప్పటికీ పార్టీ కార్యక్రమంలా నిర్వహించుకుని అందినకాడికి దోచుకున్నారని వారు విమర్శించారు. ప్రజల భాగస్వామ్యం లేకుండా బిఆర్‌ఎస్ ప్రతి కార్యక్రమం ఏకపక్షం చేయడంతోనే వారిని ప్రజలు ప్రతిపక్షంలో కూర్చోబెట్టారని వారు ఎద్దేవా చేశారు. ప్రజా పాలన అనే కార్యక్రమాన్ని ప్రజల భాగస్వామ్యంతోనే కాంగ్రెస్ పార్టీ నిర్వహిస్తుందని అందులో భాగంగానే తాము పాల్గొన్నామని వారు పేర్కొన్నారు.


## ప్రభుత్వ పథకాలు ప్రజల్లోకి తీసుకెళ్లేలా అధికారులు పనిచేయాలి: ఎమ్మెల్యే గాంధీ




వెస్ట్‌జోన్ కమిషనర్ కార్యాలయంలో సమీక్షా సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే గాంధీ,హాజరైన ప్రజాప్రతినిధులు

శేరిలింగంపల్లి, డిసెంబర్ 27ప్రభాతవార్త : తెలంగాణ ప్రభుత్వం ప్రవేశపెట్టిన పథకాలను ప్రజలల్లోకి తీసుకువెళ్లేందుకు జోనల్ అధికార యంత్రాంగం పగడ్బందీగా పనిచేయాలని శేరిలింగంపల్లి ఎమ్మెల్యే అరికెపూడి గాంధీ సూచించారు. శేరిలింగంపల్లి వెస్ట్‌జోన్ కార్యాలయంలో నిర్వహించిన ప్రజాపాలన కార్యక్రమంపై ఉన్నతాధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. రంగారెడ్డి జిల్లా డియండబ్యూఓ అధికారి నవీన్‌రెడ్డి,స్పెషల్ ఆఫీసర్ కోటేశ్వరరావు, శ్రీవాణి తదితరుల సమక్షంలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఆరుగ్యారెంటీల అమలు,దరఖాస్తుల స్వీకరణ వంటి అంశాలపై సుధీర్ఘంగా చర్చించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గాంధీ మాట్లాడుతూ.. తెలంగాణ ప్రభుత్వం ప్రవేశపెట్టిన ప్రజా పాలన విధి విదానాలపపై చర్చించటం జరిగిందన్నారు. ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఆరుగ్యారెంటీలపై అర్హులపైన పేద, మద్య తరగతి ప్రజలకు అందే విధంగా చూడాలన్నారు. ఈ కార్యక్రమంలో శేరిలింగంపల్లి సర్కిల్ డిప్యూటి కమిషనర్ రజనీకాంత్,వంశీ కృష్ణ, కార్పొరేటర్లు హామీద్‌పటేల్,రాగం నాగేందర్,దొడ్ల వెంకటేశ్, జగదీశ్వర్‌గౌడ్, పూజిత,మంజుల రఘునాథ్‌రెడ్డి, రోజాదేవి రంగారావు, మాజీ కార్పొరేటర్ సాయిబాబా తదితరులు పాల్గొన్నారు.

## 7వ తెలంగాణ రాష్ట్ర రెగట్టా పోటీలు షురూ



హైదరాబాద్, డిసెంబరు 27,ప్రభాతవార్త: తెలంగాణ సెయిలింగ్ అసోసియేషన్ నిర్వహిస్తున్న 7వ తెలంగాణ రాష్ట్ర రెగట్టా పోటీలు బుధవారం ప్రారంభమయ్యాయి. హుస్సేన్‌సాగర్‌లో జరుగుతున్న ఈటోర్నికి హైదరాబాద్, మహబూబ్‌నగర్, మేడ్చల్, నారాయణ పేట్, వికారాబాద్, వరంగల్ ఆరుజిల్లాల నుంచి 59ఎంట్రీలు వచ్చినట్లు ప్రధాన కోచ్ యాచ్‌క్లబ్ ఆఫ్ హైదరాబాద్ అధ్యక్షులు సుహేమ్ షేక్ తెలిపారు. తెలంగాణ స్టేట్ రెగట్టాలో జూనియర్, సబ్‌జూనియర్ కేటగిరీల్లో 3ప్లీట్‌లలో పోటీలు జరుగుతాయని అన్నారు. రాష్ట్రానికి దేశానికి చెందిన పలువురు అగ్రశ్రేణి సెయిలర్లు ఇందులో పాల్గొంటారని తెలిపారు. బాలికల విభాగంలో దేశంలో 1వ ర్యాంక్‌లో ఉన్న దీక్షిత కొమరవెల్లి, 3వ ర్యాంకులో ఉన్న లాహిరి కొమరవెల్లి అగ్రస్థానం కోసం పోటీ పడుతున్నారన్నారు. తెలంగాణ ఇప్పుడు సెయిలింగ్‌లో పవర్ హౌజ్‌గా ఉందని యాచ్‌క్లబ్ హైదరాబాద్ ఈఏడాది హైదరాబాద్ లోని పలువురు ఉత్సాహవంతులైన యువకులను కొత్త సెయిలర్స్‌గా తయారు చేసిందన్నారు. నగరానికి చెందిన ప్రీతి కొంగర ఆసియా క్రీడల్లో పాల్గొనడం రాష్ట్ర క్రీడా రంగానికి నూతన ఉత్తేజాన్ని అందించిందన్నారు.

## జాతీయ గీతం జనగణమనను నిత్యం ఆలపించాలి




జాతీయ జెండాకు వందనం చేస్తున్న కాలేరు వెంకటేష్

హైదరాబాద్, డిసెంబరు 27 ప్రభాతవార్త: జనగణమన గీతం గొప్ప దేశభక్తి గీతమని, నిత్యం కోట్లాది మంది అలపించి తమ దేశభక్తిని చాటుతున్నారని అంబర్‌పేట్ ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్ చెప్పారు. ప్రజా స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో అంబర్‌పేట నియోజకవర్గంలోని శివానంద్‌నగర్‌లోని నిత్య జనగణమన ప్రారంభమై 600 రోజులు పూర్తి అయిన సందర్భంగా ఆయన ముఖ్యఅతిధిగా పాల్గొన్నారు. ఈ సందర్బంగా ఆయన జాతీయ జెండాను ఎగరవేసి స్ధానిక ప్రజలు, విద్యార్థులతో కలిసి జాతీయ గీతం జనగణమనను ఆలపించారు. దేశభక్తిని పెంపొందించే జాతీయ గీతాన్ని అందరూ ఆలపించాలని విజ్ఞప్తి చేశారు. 600 రోజుల పాటు ఈ గొప్ప కార్యక్రమాన్ని ఎంతో దీక్షతో కొనసాగించిన నిర్వహకుడు ఎం.కె.శ్రీనివాస్‌ను ఎమ్మెల్యే అభినందించారు. ఈ కార్యక్రమంలో పార్టీ డివిజన్ అధ్యక్షుడు మేడి ప్రసాద్, నాయకులు, స్ధానిక ప్రజలు పాల్గొన్నారు.

## ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను ప్రణాళికా బద్ధంగా పూర్తి చేస్తా

ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి



ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డిని సన్మానిస్తున్న హెచ్‌ఎంటీ నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు

నాచారం, డిసెంబర్ 27 ప్రభాతవార్త: ఎన్నికల ముందు ఇచ్చిన హామిలను ప్రణాళికా బద్ధంగా పూర్తి చేస్తానని ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి పేర్కొ న్నారు. నాచారం హెచ్ ఎంటీ నగర్ వెల్ఫేర్ అసోసి యేషన్ ఆద్వర్యంలో అసోసి యేషన్ కమ్యూనిటీ హాల్లో ఇటీవల భారి మెజార్టీతో గెలిచిన ఎమ్మెల్యే బండారి లక్ష్మారె డ్డిని ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అసోసియేషన్ వారికి కృతజ్ఞతలు చెప్పారు. ఈ సందర్భంగా వెల్ఫేర్ అసోసియేషన్ ప్రతినిధులు ఎమ్మెల్యే బిఎల్‌ఆర్‌కు పలు సమస్యలను పరిష్కరించాలని విజ్ఞప్తి చేశారు. ముఖ్యంగా హెచ్‌ఎంటీ నగర్ పెద్ద చెరువు సుందరీకరణ పనులను త్వరితగతిన పూర్తి చేసి చుట్టు వాకింగ్ ట్రాక్‌ను పూర్తి చేయాలని, పెద్ద చెరువుపై నిర్మించిన ఎస్‌టీపీని తొందరగా ప్రారంభించాలని ఎమ్మెల్యేను కోరారు. అందుకు ఆయన సానుకూలంగా స్పందించి సమస్యలను ఒక్కటిగా పూర్తి చేస్తామని వారికి హామి నిచ్చారు. ఈ కార్యక్రమంలో వెల్ఫేర్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి వి.డీ కోటేశ్వర్ రావు, వైస్ ప్రసిడెంట్ జనార్ధన్ రావు, బాబురావు, సతీష్, యాదగిరి రెడ్డి,బుచ్చయ్య, పాండు రంగారావు, కోటేశ్వర్ రావు, కిషన్‌తో పాటు పలువురు పాల్గోన్నారు.

## నూతన సంవత్సర వేడుకలను ప్రశాంతంగా జరుపుకోవాలి

ఇన్‌స్పెక్టర్ సీతయ్య



చిక్కడపల్లి, డిసెంబరు 27 ప్రభాతవార్త: నూతన సంవత్సరం వేడుకలను ప్రజలు, యువత ప్రశాంతంగా జరుపుకోవాలని చిక్కడపల్లి పోలీసుస్టేషన్ ఇన్‌స్పెక్టర్ ఏరుకొండ సీతయ్య కోరారు. బుధవారం పోలీసుస్టేషన్‌లో ఆయన మాట్లాడారు. పోలీసు నిబంధనలు పాటిస్తూ కొత్త సంవత్సరం 2024 వేడుకలను ప్రశాంతంగా నిర్వహించుకోవాలని, మద్యం సేవించి వాహనాలు నడపరాదని, మైనర్‌లకు ఎట్టి పరిస్థిఉల్లో వాహనాలు ఇవ్వవద్దని తల్లిదండ్రులకు సూచించారు. త్రిబుల్ రైడింగ్, అతివేగంగా వాహనాలు నడిపితే అటువంటి వారిపై చట్టపరమైన చర్యలు ఉంటాయని హెచ్చరించారు. యువత మత్తు పదార్ధాలకు, మాదవ ద్రవ్యాలకు బానిస వాద్దని సూచించారు. యువత చెడు మార్గాల్లో వెళ్ళరాదని సలహా ఇచ్చారు. యువత డ్రగ్స్‌కు బానిసై తమ ఉజ్వల భవిష్యత్తును నాశనం చేసుకోవద్దన్నారు.

## అణగారిన వర్గాల అభ్యున్నతికి కాంగ్రెస్ పెద్దపీత వేస్తుంది

**బిజెఎంసి కాంగ్రెస్ అధ్యక్షులు పూలపల్లి కృష్ణారెడ్డి**

నార్సింగి, డిసెంబర్ 27 ప్రభాతవార్త : కాంగ్రెస్ పార్టీ అణగారిన వర్గాల అభ్యున్నతికి పెద్దపీత వేస్తుందని బండ్లగూడ జాగీర్ కార్పోరేషన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పూలపల్లి కృష్ణారెడ్డి పేర్కొన్నారు. బుధవారం కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రజలకు ఇచ్చిన ఆరు గ్యారెంటీలను అర్హులందరికి అందజేసేందుకు సీఎం రేవంత్‌రెడ్డి ఈనెల 28 నుంచి జనవరి ఆరో తేదీ వరకు దరఖాస్తు చేసుకునేందుకు అవకాశం కల్పించారని తెలిపారు. పదేళ్ల దొరల పాలనలో ఒక్కటంటే ఒక్కటి కూడా కొత్త రేషన్ కార్డులు ఇవ్వకుండా నిరుపేదలను ఇబ్బందులకు గురి చేశారన్నారు. గతంలో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన రేషన్ కార్డులతోనే ఇంకా రాష్ట్ర ప్రజలు రేషన్ సరుకులు పొందుతున్నారని, మళ్లీ ఇప్పుడు కాంగ్రెస్ పార్టీయే కొత్త రేషన్ కార్డులు ఇవ్వబోతుందన్నారు. మహాలక్ష్మీ, గృహజ్యోతి, యువ వికాసం, ఇందిరమ్మ ఇళ్లు, చేయూత, రైతు భరోసా వంటి గ్యారెంటీలన్నింటిని నెరవేర్చేందుకు సీఎం రేవంత్‌రెడ్డి ప్రణాలికలను రూపొందించారన్నారు. ఇప్పటికే మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం పతకంను నెవరేర్చామని, మహిళలంతా ఆనందంగా ఆర్టీసి బస్సుల్లోనే ప్రయాణిస్తున్నారన్నారు. త్వర లోనే రైతులకు రుణమాఫీ, రైతు భరోసా పతకాలు అమలు అవుతాయన్నారు. కాంగ్రెస్ పార్టీ కార్పోరేటర్లు, నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున హాజరై విజయవంతం చేయాలని కృష్ణారెడ్డి కోరారు. ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నేత నవీన్ తదితరులు పాల్గొన్నారు.

## వెనుకబడిన బ్రామ్మణుల అభివృద్ధికి ప్రభుత్వం పాటుపడుతుంది

**తెలంగాణ ఐటి, పరిశ్రమలశాఖా మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు**



మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబుకు ఆహ్వానపత్రం అందిస్తున్న బ్రమ్మాణ అసోసియేషన్ నాయకులు

ముషీరాబాద్, డిసెంబర్ 27, ప్రభాతవార్త: ఆర్థికంగా వెనుకబడిన బ్రాహ్మణుల అభివృద్ధికై తెలంగాణ ప్రభుత్వం పాటుపడుతుందని తెలంగాణ ఐటి, పరిశ్రమల శాఖా మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు స్పష్టం చేశారు. బుధవారం తెలంగాణ బ్రాహ్మణ అఫీషల్స్ అండ్ ప్రొఫెషనల్స్ వెల్ఫేర్ అసోసియేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డాక్టర్ వింజమూరి సుధాకర్, కన్వీనర్ పి.వి.రాంచందర్‌రావు మంత్రిని కలసి ఈనెల 30వ తేదీ తెలుగు విశ్వవిద్యాలయంలో నిర్వహిస్తున్న రాష్ట్ర స్థాయి సదస్సుకు ముఖ్యఅతిథిగా హాజరవ్వాలని కోరుతూ ఆహ్వాన పత్రిక అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బ్రాహ్మణుల ఐక్యతకు, పూర్వ వైభవం కోసం నిర్వహిస్తున్న ఈ సదస్సుకు రాష్ట్ర దేవాదాయ శాఖా మంత్రి కొండా సురేఖ, కమర్షియల్ టాక్స్ కమీషనర్ డాక్టర్ టి.కే.శ్రీదేవి, సచితానంద సరస్వతి స్వామిలు హాజరై ప్రసంగి స్తారని తెలిపారు. అనంతరం మంత్రి శ్రీధర్‌బాబు మాట్లాడుతూ బ్రాహ్మణ ఐక్యతకు, పూర్వవైభవం కోసం చేసే కృషిలో తాను భాగస్వామిని అవుతానని హామీ ఇచ్చారు. రాష్ట్ర ప్రభుత్వం అందించే ఆరు గ్యారంటీలను వినియోగించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ ఉపాధ్య క్షులు పి.వెం కటరమణ, అదనపు ప్రధాన కార్యదర్శి పి.సీతారామయ్య, సభ్యులు ఎస్.భానుశర్మ, భరత్‌కుమార్, వేదాంతం పవన్‌కుమార్ పాల్గొన్నారు.

## ప్రజా పాలనను సద్వినియోగం చేసుకోవాలి




సమావేశంలో మాట్లాడుతున్న అధికారులు

కంటోన్మెంట్, డిసెంబర్ 27 ప్రభాతవార్తః రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన అభయహస్తం, గ్యారెంటీలకు సంబధించిన దరఖాస్తుల స్వీకరణ నిర్వహించనున్న ప్రజాపాలన కార్యాక్రమాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కంటోన్మెంట్ బోర్డు సీఈఓ మధుకర్ నాయక్ అన్నారు. ఈ మేరకు బుధవారం బోర్డు కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యాక్రమంలో సికింద్రాబాద్ కంటోన్మెంట్ ఎమ్మెల్యే లాస్య నందిత, ప్రజాపాలన స్పెషల్ ఆఫీసర్ శకుంతల, ఇంచార్జిలు ఆర్‌డీఓ రవికుమార్‌తో కలిసి ప్రజాపాలన దరఖాస్తులను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సీఈఓ మాట్లాడుతూ ఈనెల 28 నుంచి వచ్చేనెల 6వ తేదీవరకు కంటోన్మెంట్‌లోని అన్ని వార్డుల పరిధిలో ప్రజాపాలన దరఖాస్తుల స్వీకరణ కొనసాగుతుందన్నారు. డిసెంబర్ 31, జనవరి 1న మాత్రం సెలవు ఉంటుందని తెలిపారు. వార్డుల వారీగా ప్రతిరోజు నాలుగు వేర్వేరు ప్రాంతాల్లో దరఖాస్తుల స్వీకరణ ఉంటుందన్నారు. అనంతరం ఆర్‌డీఓ రవికుమార్ మాట్లాడుతూ అభయ హస్తం కింద ప్రభుత్వం అందజేసే పథకాలకు అన్నింటికి ఒకే దరఖాస్తు ఉంటుందన్నారు. ఈ కార్యాక్రమంలో కంటోన్మెంట్ కంటెస్టెడ్ ఎమ్మెల్యే డాక్టర్ జీవీ వెన్నెల గద్దర్, తహాసీల్దార్‌లు పద్మసుందరి, అశోక్, బోర్డు అధికారులు అఫ్జల్, అక్బర్‌అలీ, దేవేందర్, మహేందర్, గోపాలకృష్ణ, బాలకృష్ణ, ఉమాశంకర్, రాజ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## అయ్యప్ప స్వామి పంబరట్టు పూజల్లో పాల్గొన్న ఎమ్మెల్యే

ఘట్‌కేసర్ రూరల్, డిసెంబర్ 27, ప్రభాత వార్త: పోచారం గ్రామంలోని శ్రీ సర్వమంగళ సమేత స్ఫటిక లింగేశ్వర స్వామి దేవాలయ ప్రాంగణంలో బుధవారం శ్రీ అయ్యప్ప స్వామి మహాపడిపూజోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా స్థానిక ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి పాల్గొని శ్రీ అయ్యప్ప స్వామి మహాపడిపూజోత్సవ వేడుకల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ శ్రీ అయ్యప్ప స్వామి ఆశీస్సులు తెలంగాణ ప్రజలపై ఉండాలని ఆకాంక్షించారు. అయ్యప్ప స్వామి మలాధారణ ధరించిన భక్తులు స్వామివారికి నిత్యపూజలు చేయడం వారి భక్తికి నిదర్శనమని అన్నారు. ఈ సందర్భంగా నిర్వహకులు స్వామి వారిని గ్రామంలో ఊరేగించారు. అనంతరం స్వామివారికి పంబారట్టు పూజలు నిర్వహించారు.

## కాంగ్రెస్‌తోనే అభివృద్ధి సాధ్యం




సమావేశంలో పాల్గొన్న చార్మినార్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంఛార్జీ ముజీబుల్లా షరీఫ్,నాయకులు

చార్మినార్,డిసెంబరు 27 ప్రభాతవార్త : రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వంతోనే అభివృద్ధి సాధ్యమవుతుందని చార్మినార్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంఛార్జీ ముజీబుల్లా షరీఫ్ అన్నారు.పాతబస్తీ మూసాబౌలిలో బుధవారం నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ డిసెంబరు 28 నుంచి జనవరి 6వ తేదీ వరకు జరగనున్న ప్రజా పాలన కార్యక్రమంలో ప్రజలు ఆరు గ్యారంటీలకు సంబంధించిన ధరఖాస్తులను అంద చేయాలని, ప్రభుత్వం ప్రవేశ పెట్టిన సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతీ ఒక్కరికి అందేలా కృషి చేస్తానని తెలిపారు.సమావేశంలో కాంగ్రెస్ నాయకులు హైదర్ జాఫ్రీ,మీర్జా అస్గర్ అలీ,అస్లాం షరీఫ్,మహ్మద్ థానీస్,దినేష్ బిడ్లా,దీపక్ బిడ్లా,మహ్మద్ సలీం,మహ్మద్ జుబేర్‌లు పాల్గొన్నారు.

## పథకాలను సద్వినియోగం చేసుకోవాలి



బహదూర్‌పుర నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంఛార్జీ రాజేష్ కుమార్

చార్మినార్,డిసెంబరు 27 ప్రభాతవార్త : పాతబస్తీ ప్రజలు ప్రభుత్వ సంక్షేమ పథకాలను అన్ని విధాల సద్వినియోగం చేసుకోవాలని బహదూర్‌పుర నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంఛార్జీ పులిపాటి రాజేష్ కుమార్ అన్నారు.బహదూర్‌పుర నియోజకవర్గం పరిధిలోని దూద్‌బౌలిలో బుధవారం కాంగ్రెస్ నాయకులతో కలిసి నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం ప్రకటించిన ఆరు గా ్యరంటీలను కాంగ్రెస్ పార్టీ వ్యవస్థాపక దినోత్సవం సందర్భంగా ఈ నెల 28వ తేదీ నుంచి వచ్చే నెల ఆరవ తేదీ వరకు నియోజకవర్గంలోని ఆరు డివిజన్‌లలో ఏర్పాటు చేసిన కేంద్రాలలో ప్రజలు నుంచి ప్రజా పాలన ధరఖాస్తులను స్వీకరించటం జరుగుతుందని తెలిపారు.పాతబస్తీ ప్రజలు ఆరు గ్యారంటీలకు సంబంధించిన ధరఖాస్తులను ప్రజా పాలన కార్యక్రమంలో అధికారులకు అంద చేయాలని ఆయన కోరారు.ఈ సమావేశంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు జి,కన్నయ్యలాల్,సయ్యద్‌ఇక్బాల్‌తో పాటు పలువురు నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

## నూతన సంవత్సర క్యాలెండర్‌ను ఆవిష్కరించిన ఎమ్మెల్యే మాగంటి

సంజీవరెడ్డి నగర్, డిసెంబర్ 27, ప్రభాతవార్త : వెంగళ్ రావు డివిజన్ మధురానగర్ కమిటీ హాల్‌లో బుధవారం జూబ్లీహిల్స్ నియోజకవర్గ శాసనసభ్యులు, బిఆర్‌ఎస్ పార్టీ హైదరాబాద్ జిల్లా అధ్యక్షులు మాగంటి గోపినాథ్ ముఖ్య అతిథిగా పాల్గొని నూతన సంవత్సర క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జూబ్లీహిల్స్ నియోజవకర్గ ప్రజలు అందరికీ నూతన సంవత్సర, సంక్రాంతి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ దేదీప్యరావు, మధురనగర్ కమిటీ సభ్యులు సత్యనారాయణ, రాజు, కళ్యాణ్, చక్రవర్తి, రాజన్, సుగుణ, విశ్వప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

## 30న తెలంగాణ స్టేట్ లీగల్ సర్వీస్ అథారిటీ జాతీయ లోకదాలత్ నిర్వహణ

సంజీవరెడ్డి నగర్, డిసెంబర్ 27, ప్రభాతవార్త : తెలంగాణ స్టేట్ లీగల్ సర్వీస్ అథారిటీ జాతీయ లోకదాలత్‌ను ఈ నెల 30వ తేదీన నిర్వహిస్తున్నట్లు ఎస్సార్‌నగర్ ఇన్స్‌పెక్టర్ పి.వి. రామ్ ప్రసాద్ రావు తెలియజేశారు. సెటిల్‌మెంట్ కోసం రాష్ట్రంలోని డిఫరెంట్ కోర్టుల నుండి పైకి టేకప్ కేసులు, క్రిమినల్ కేసులు, సమ్మిళితమైన చిన్న కేసులు వున్నందునవలన, న్యాయ సేవాధికార సంస్థ, స్థానిక పోలీసులు ఫిర్యాదుదారులు, ప్రతివాదులను గౌరవప్రదమైన న్యాయమూర్తికి ముందు జరిగిన వివాదానికి సామరస్యపూర్వక పరిష్కారం కోసం అభ్యర్థించారు. మీకు సహాయం చేయడానికి, సూచనలు అందించడానికి స్థానిక ఎస్సార్‌నగర్ పోలీస్ స్టేషన్‌కు వచ్చి వారిని సంప్రదించాలని తెలిపారు. ఏదైనా సమాచారం కోసం దిగువ పేర్కొన్న నంబర్‌లలో సంప్రదించాలని కోరారు.

**ఎస్సార్ నగర్ ఇన్స్‌పెక్టర్ పి.వి.రామ్ ప్రసాద్ రావు - పిఎస్,**

**ఎస్ఆర్ : 8712661276**

**స్టేషన్ హౌస్ ఆఫీసర్ (సిఐ) : 8712660499**

**అడీషనల్ ఇన్స్‌పెక్టర్ (డిఐ) : 8712661069**

**అడ్మిన్ ఎస్ఐ : 8712661076**

## పౌర సరఫరాలశాఖ కమిషనర్‌ను కలిసిన నాన్‌గజిటెడ్ ఉద్యోగులు



అఫ్జల్‌గంజ్,డిసెంబర్ 27ప్రభాతవార్త:తెలంగాణ ఫౌర సరఫరాలశాఖ కమీషనర్‌గా పదవి భాద్యతలు చేపట్టిన దేవేంద్రసింగ్ చౌహాన్‌ను తెలంగాణ నాన్‌గజిటెడ్ హైదరాబాద్ జిల్లా అధ్యక్షులు డాక్టర్ ఎస్.ఎం.ముజీబ్ హుస్సేనీ మర్యాద పూర్వకంగా కలిశారు.డిఎస్‌చౌహాన్‌కు డాక్టర్ ఎస్.ఎం.ముజీబ్‌హుస్సేనీ,కార్యదర్శి విక్రమ్‌కుమార్, కార్యవర్గసభ్యులు బొల్లిగిద్దశంకర్‌లు కలిసి బోకె అందచేశారు. ఈసందర్బంగా ఆయన మాట్లాడుతూ సమర్ధవంతంగా, భాద్యత యుతంగా పని చేసుందని ఆకాంక్షించారు. పౌరసరఫరాలశాఖ ఉద్యోగులు సంస్ద కోసం కష్టపడి పనిచేయాలని కోరినట్లు తెలిపారు.ఉద్యోగుల సమస్యలు తన దృష్టికి తీసుకు వస్తే పరిష్కరించేందుకు కృషిచేస్తానని హామి ఇచ్చినట్లు తెలిపారు.

## మహాపడి పూజల్లో పాల్గొన్న అయ్యప్పస్వాములు

అఫ్జల్‌గంజ్, డిసెంబర్ 27ప్రభాతవార్త: నేతాజీ నగర్ కాలనీలో అయ్యప్ప స్వామి మహాపడి సుఖేష్‌స్వామి ఆద్వర్యంలో మహా వైభవంగా కొనసాగింది.అయ్యప్పస్వామి మహాపడి పూజను కాశీ విశ్వనాథ్ సన్నిదానం దాసరి రాజ్‌కుమార్ గురుస్వామి, ఎం.వినోద్‌కుమార్‌గురుస్వామి, కిరణ్‌గురుస్వామి, రమేష్‌గురుస్వామి నిర్వహించారు. అయ్యప్పస్వామిభక్తి గీతాలను ఆలపించారు. భక్తులకు అన్నదానం చేశారు.ఈకార్యక్రమంలో కాలని అధ్యక్షులు లక్ష్మినారాయణ,ప్రధాన కార్యదర్శి జయబాబుస్వామి,చైర్మన్ గోవర్దన్ సాంబశివరావు,సుఖేష్‌స్వామి పాల్గొన్నారు.

## ఆరు గ్యారెంటీల కోసం అర్హులందరూ దరఖాస్తు చేసుకోవాలి

**ఆదం సంతోష్ కుమార్**



అడ్డగుట్ట, డిసెంబర్ 27 ప్రభాతవార్తః కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన గ్యారెంటీలను అర్హులైన ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని టీపీసీసీ ప్రధాన కార్యాదర్శి, సికింద్రాబాద్ కంటెస్టెడ్ ఎమ్మెల్యే ఆదం సంతోష్‌కుమార్ సూచించారు. బుధవారం తుకారంగేట్‌లోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయం ఆవరణలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అసెంబ్లీ ఎన్నికల్లో భాగంగా ఇచ్చిన వాగ్దానాలను అమలు చేసేందుకు సిద్దంగా ఉందన్నారు. అందుకోసం అభయ హస్తం పేరుతో ప్రజా పాలన అందించేందుకు కృషి చేస్తోందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి నెల తిరగకముందే ఇచ్చిన హామీలను అమలుపరిచేందుకు కృషి చేస్తుందన్నారు. గురువారం నుంచి జనవరి 6వ తేదీ వరకు ఈ గ్యారెంటీల కోసం రాష్ట్ర ప్రభుత్వం దరఖాస్తు చేసుకునే వీలు కల్పింస్తుందన్నారు. అర్హులైన వారందరూ తప్పనిసరిగా దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. ప్రజలకు ఈ పథకాలపై అవగాహన కల్పించాల్సిన అవసరం సికింద్రాబాద్ నియోజకవర్గంలోని కాంగ్రెస్ నాయకులు, కార్యాకర్తలు ఉందన్నారు. తెలియని ఆరికి వివరించి దరఖాస్తు చేసుకునేందుకు సహాయపడాలన్నారు. నియోజకవర్గంలోని ఐదు డివిజన్‌లలో డివిజన్‌కు 4 సెంటర్‌లను ఏర్పాటు చేశారని, సెంటర్‌కు ఒక అధికారిని నియమించినట్లు చెప్పారు.

## అర్హులంతా ఆరు గ్యారంటీలకు దరఖాస్తు చేసుకోండి

**బండ్లగూడ కార్పోరేషన్ మేయర్ మహేందర్‌గౌడ్**




బండ్లగూడ కార్పోరేషన్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడుతున్న మేయర్ బుర్ర మహేందర్‌గౌడ్

నార్సింగి, డిసెంబర్ 27 ప్రభాతవార్త : బండ్లగూడ జాగీర్ కార్పోరేషన్ పరిధిలోని అర్హులైన ప్రజలంతా "ఆరు గ్యారెంటీల" కోసం దరఖాస్తు చేసుకోవాలని మేయర్ బుర్ర మహేందర్‌గౌడ్ పేర్కొన్నారు. బుధవారం కార్పోరేషన్ కార్యాలయంలో డిప్యూటీ మేయర్ పూలపల్లి రాజేందర్‌రెడ్డి, కమీషనర్ సతీష్ చంద్ర, ఇతర అన్ని శాఖల అధికారులతో కలిసి మేయర్ ప్రజా పాలన కార్యక్రమంపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈనెల 28.వ,తేదీ నుంచి జనవరి 6.వ,తేదీ వరకు ఆరు గ్యారెంటీలకు దరఖాస్తు చేసుకునేందుకు రాష్ట్ర ప్రభుత్వం అనుమతించిందని, అర్హులైన ప్రజలంతా తమ తెల్ల రేషన్ కార్డులు, ఆధార్ కార్డులతో దరఖాస్తు చేసుకోవాలన్నారు. రేషన్ కార్డులు లేని వారు సైతం దరఖాస్తు చేసుకునే వెసలుబాటు ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో కార్పోరేటర్లు, కో ఆప్షన్ సభ్యులు, అధికారులు పాల్గొన్నారు.

## అయోధ్య రాముని పూజిత అక్షింతల ఊరెగింపు

పెద్దేముల్, డిసెంబరు 27, ప్రభాతవార్త: పెద్దేముల్ మండలం మంబాపూర్‌లో బుదవారం అయోధ్య రాముని పూజిత అక్షింతల ఊరెగింపు కార్యక్రమాన్ని అంగరంగ వైభవంగా నిర్వహించారు. స్థానిక శివాలయం నుంచి శ్రీ ఆంజనేయస్వామి దేవాలయం మీదుగా రామాలయా దేవాలయం వరకు శ్రీరాముని చిత్రపటంతో పాటు పూజిత అక్షింతలను పల్లకిలో ఊరెగింపుగా తీసుకెళ్ళారు. శ్రీరామ రామ జయరామ రామ అంటు నినాదాలు చేస్తు భజన సంకీర్తనలతో పల్లకి సేవా కార్యక్రమం కన్నుల పండువగా నిర్వహించారు. పూజిత అక్షింతలను శ్రీరామాలయంలో భద్రపరిచారు. ఐదు రోజుల పాటు భజనలు, శ్రీరామనామ సంకీర్తనల తరువాత గ్రామంలోని ప్రతి ఇంటికి పూజిత అక్షింతలను వితరణ చేస్తామని నిర్వాహకులు తెలిపారు.

## 5241 కేసుల్లో శిక్షలు ఖరారు

**రాచకొండ కమిషనరేట్ పరిధిలో పెరిగిన నేరాలు**

**వార్షిక నివేదిక సమర్పించిన రాచకొండ సిపి సుధీర్‌బాబు**




వివరాలు వెల్లడిస్తున్న రాచకొండ కమిషనర్ సుధీర్‌బాబు

ఎల్‌బినగర్, డిసెంబర్ 27 ప్రభాతవార్త: రాచకొండ కమిషనరేట్ పరిధిలో నేరాల శాతం పెరిగిందని రాచకొండ పోలీస్ కమిషనర్ సుధీర్‌బాబు తెలిపారు. రాచకొండ కమిషనరేట్ పరిధిలో వార్షిక నేర నివేదికను బుధవారం నాగోల్ దేవకి కన్వెన్షన్ సెంటర్లో ఏర్పాటుచేసిన సమావేశంలో విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 2022 సంవత్సరంతో పోలిస్తే 2023లో 6.86 శాతం నేరాలు పెరిగాయన్నారు. 2023 సంవత్సరంలో 27,586 సైబర్ కేసులు నమోదు అయ్యాయని తెలిపారు. రాచకొండ పరిధిలో సైబర్ నేరాలు 25 శాతం పెరిగినట్లు వెల్లడించారు. మానవ అక్రమ రవాణా కేసులకు సంబంధించి 58 కేసులు నమోదు అయ్యాయని అందులో 163 మంది నిందితులపై కేసులు నమోదు చేసి అరెస్టు చేశామన్నారు. వివిధ రకాల బెట్టింగులు గేమింగ్‌లకు సంబంధించిన యాక్ట్ క్రింద 108 కేసులు నమోదు చేశామని అందులో 972 మంది నిందితులపై కేసు నమోదు చేసి అరెస్టు చేశామన్నారు. ఇక మహిళలపై 6.65 శాతం నేరాలు తగ్గాయన్నారు. ఇటీవల రాష్ట్రవ్యాప్తంగా మాదక ద్రవ్యాలకు సంబంధించి పెద్ద ఎత్తున కేసులు నమోదు కాగా రాచకొండ కమిషనరేట్ పరిధిలో మాదకద్రవ్యాలకు సంబంధించి 282 కేసులు నమోదయ్యా అన్నారు. మాదక ద్రవ్యాల కేసులో 698 మందిని అరెస్టు చేయడం జరిగిందన్నారు. మాదక ద్రవ్యాల కేసులో 12 మందిపై పీడీ యాక్ట్ కూడా నమోదు చేశామన్నారు. 2023 సంవత్సరంలో జరిగిన వివిధ నేరాలకు సంబంధించి 5,241 కేసుల్లో నిందితులకు శిక్షలు ఖరారు అన్నారు. 62 శాతం కన్విక్షన్ రేటు పెరిగిందని తెలిపారు. రాచకొండ పరిధిలో 20 కేసుల్లో నిందితులకు జీవిత ఖైదు కూడా విధించడం జరిగిందని తెలిపారు.

**దేశంలోనే అతిపెద్ద పోలీస్ కమిషనరేట్**

దేశంలోనే అతిపెద్ద పోలీస్ కమిషనరేట్ రాచకొండ పోలీస్ కమిషనరేట్ రాచకొండ కమిషనరేట్ పరిధిని అర్బన్, సెమి అర్బన్, రూరల్ అని 3 ప్రాంతాలుగా విభజించి పర్యవేక్షిస్తున్నామని అన్నారు. పేకాట, దింగతనాలు, చైన్ స్నాచింగ్, ఆటోమొబైల్, ఇండ్లలో దింగతనం, హత్యలు, కిడ్నాపింగ్, రేప్, గృహహింస లాంటి అన్ని కేసుల్లో గత సంవత్సరం 25,815 కేసులు కాగా ఈ సంవత్సరం 27,586 కేసులు 6.86 శాతం పెరిగాయన్నారు. 2022లో సైబర్ క్రైమ్ నేరాలు 2049 కాగా, 2023 నాటికి 2562 అంటే 25 శాతం పెరిగాయన్నారు. కమిషనరేట్ పరిధిలో 36,126 కేసులు నమోదు కాగా 75శాతం పరిష్కరించబడ్డాయని 61శాతం కేసుల్లో శిక్షలు ఖరారు అయ్యాయని టెక్నాలజీ కమ్యూనికేషన్ సహకారంతో కేసులు పరిష్కారం సులభం అవుతుందని చైన్ స్నాచింగ్, అత్యాచారం, సాధారణ దోపిడీ కేసులు గత ఏడాది కంటే ఇప్పుడు తగ్గాయి అని అన్నారు. గత ఏడాది కేసులలో లెక్కించబడన డబ్బు, జూదం ఆక్ట్, ఎలక్షన్ సంబంధించిన కిట్లు, లక్కీడ్రా, చైన్‌స్నాచింగ్ ఇతర కేసులకి కలిపి రూ.9,16,25,73 నగదు పట్టుకున్నారు. ట్రాఫిక్ సంబంధించిన కేసుల్లో ఓవర్ స్పీడ్, సెల్ఫోన్ డ్రైవింగ్, సిగ్నల్ జంప్, విథౌట్ హెల్మెట్, ఇర్రెగ్యులర్ నెంబర్ ప్లేట్, రాంగ్ సైడ్ డ్రైవింగ్, ట్రిపుల్ రైడింగ్, నోఎంట్రీ, విథౌట్ డ్రైవింగ్ లైసెన్స్, సీట్ బెల్ట్, డ్రంక్‌అండ్‌డ్రైవ్ కేసులలో గత సంవత్సరం కంటే 47.61శాతంపెరిగాయి అని తెలిపారు. ఇట్టి కార్యక్రమానికి రాచకొండ పోలీస్ కమిషనరేట్ పరిధిలోని బి.సాయిశ్రీ, డీసీపీలు, ఏడిసిపిలు, ఏసిపి ట్రాఫిక్, డిసిపి, సిఐలు, డిఐలు, ఎస్సైలు పాల్గొన్నారు.

## 29న కలెక్టరేట్‌లో ఉపాధి కల్పన

మేడ్చల్ జిల్లా ప్రతినిధి, డిసెంబరు 27, ప్రభాతవార్త : ఈ నెల 29వ తేదీన మేడ్చల్ జిల్లా కలెక్టరేట్‌లోని జిల్లా ఉపాధి కల్పన కార్యాలయం (ఎంప్లాయిమెంట్ ఆఫీస్)లో నిరుద్యోగ యువతీ,యువకుల కోసం జాబ్ మేళా జరుగుతుందని ఆసక్తి ఉన్న వారు పాల్గొనాలని మేడ్చల్-మల్కాజ్‌గిరి జిల్లా ఉపాధి కల్పన అధికారి ఎం.వై.నిర్మల పేర్కొన్నారు. 29న శుక్రవారం ఉదయం 11గంటల నుంచి మధ్యాహ్నం 2గంటల వరకు జాబ్ మేళా కలెక్టరేట్‌లోని ఉపాధి కల్పన అధికారి కార్యాలయంలో జాబ్‌మేళా నిర్వహించటం జరుగుతుందన్నారు. మేడ్చల్-మల్కాజ్‌గిరి జిల్లాకు చెందిన యువతీ, యువకులు ఈ ఇంటర్వ్యూలకు హాజరు కావాలని ఆమె సూచించారు. ట్రెడ్జ్ ఐటి హైదరాబాద్ కంపెనీలో బిజినెస్ డవలప్‌మెంట్ ఎక్జిక్యూటీవ్ 30పోస్టులకు డిగ్రీ, ఎంబిఎ ఉన్న వారికి 16నుంచి 18వేల రూపాయల వరకు వేతనం ఉంటుందని ఆసక్తి ఉన్న వారు ఇంటర్వ్యూలకు హాజరు కావాలన్నారు. అదే కంపెనీలో కస్టమర్ సపోర్ట్ ఎక్జిక్యూటీవ్ పోస్టులు 60 ఉన్నట్లు వీటికి ఇంటర్ లేదా డిగ్రీ అర్హత ఉండాలన్నారు. 12వేల నుంచి 18వేల రూపాయల వరకు వేతనం ఉంటుందన్నారు. అదే కంపెనీలో టెల్ మార్కెటింగ్ ఎక్జిక్యూటీవ్ 50పోస్టులకు డిగ్రీ, ఎంబిఎ ఉన్న వారు అర్హులని 15వేల నుంచి 18వేల రూపాయల వరకు వేతనం ఉంటుందని అన్నారు. ఆసక్తి ఉన్న నిరుద్యోగ యువతీ, యువకులు డబ్ల్యుడబ్ల్యుడబ్ల్యు.ఎన్‌సిఎస్.జిఒవి.ఇన్ పోర్టల్‌లో రిజిష్టర్ చేసుకుని హాజరు కావాలని హెచ్‌ఆర్ ప్రతినిధులచే ఇంటర్వ్యూలు జరుగనున్నట్లు ఆమె వివరించారు.

## క్రిస్మస్ కానుకలు పంపిణీ చేసిన ఎమ్మెల్యే



అల్వాల్, డిసెంబరు 27 ప్రభాతవార్త: మల్కాజిగిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి క్రిస్మస్ కానుకలు అందించారు. వెంకటాపురం డివిజన్ పరిధిలోని దినకర్ క్రైస్తవ ప్రార్ధన మందిరంలో స్థానిక కార్పొరేటర్ సబిత అనీల్ కిషోర్‌తో కలిసి ఎమ్మెల్యే కార్యక్రమంలో పాలు పంచుకున్నారు. క్రిస్టియన్ సోదరులు పండుగను సుఖ సంతోషాలుతో జరుపుకోవాలని మర్రి ఈ సందర్భంగా కోరారు. అర్హులైన ప్రతి ఒక్కరికి క్రిస్మస్ కానుకలు అందుతాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నేతలు అనీల్ కిషోర్, సతీష్, పరమేష్, ప్రవీణ్, ప్రేమ్, శశి, అర్చన పాల్గొన్నారు.

## న్యాయశాఖలో మైనార్టీలకు తగిన ప్రాధాన్యత ఇవ్వాలి

**ఆల్ఇండియా అడ్వకేట్స్ వెల్ఫేర్ అసోసియేషన్**



సమావేశంలో పాల్గొన్న అసోసియేషన్ ప్రతినిధులు

హైదరాబాద్, డిసెంబరు 27,ప్రభాతవార్త: న్యాయశాఖలోని పలు డిపార్ట్‌మెంట్‌లలో మైనార్టీలకు తగిన ప్రాధాన్యత కల్పించాలని ఆలిండియా అడ్వకేట్ వెల్ఫేర్ అసోసియేషన్ కన్వీనర్ నిరాత్ అహ్మద్ బేగ్ అన్నారు. ఈమేరకు బుధవారం సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ 1956నుంచి ఇప్పటివరకు న్యాయశాఖలోని అడ్వకేట్ జనరల్, అడిషనల్ అడ్వకేట్ జనరల్, పబ్లిక్ ప్రాసిక్యూటర్ పోస్టుల్లో ఒక్కటి కూడా కేటాయించలేదన్నారు. రాష్ట్రంలో తాము 13శాతం జనాభా ఉన్నప్పటికీ తగిన న్యాయం జరగడం లేదని కావున రేవంత్‌రెడ్డి ఆధ్వర్యంలోని కాంగ్రెస్ ప్రభుత్వం మైనార్టీలకు తగిన పోస్టుల్లో ప్రాధాన్య కల్పించాలని విజ్ఞప్తి చేశారు. ఈకార్యక్రమంలో అసోసియేషన్ ప్రతినిధులు షేక్అహ్మద్ అలీ, సయ్యద్ అన్వర్, అలీఫారుఖ్, ఇఫ్తికార్ అలీ తదితరులు పాల్గొన్నారు.

## లాలాపేట్‌లో ఘనంగా మండల పూజ



తార్నాక, డిసెంబర్ 27 ప్రభాతవార్త: లాలాపేట్‌లోని అయ్యప్ప సేవా సమితి ఆధ్వర్యంలో బుధవారం లక్ష్మిగణపతి దేవస్థానంలో 33వ మండల పూజను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయంలో గణపతి హోమం, సర్వాభిషేకాలు, సహస్రనామార్చన, అష్టోత్తరంతో పాటు వివిద రకాల ప్రత్యేక పూజలను కన్నుల పండువగా నిర్వహించారు. స్వామియే శరణం అయ్యప్పా అంటూ భక్తులు చేసిన శరణు గోషతో లాలాపేట్ ప్రాంతం పూర్తిగా ఆధ్యాత్మిక వాతావరణం, నెలకొంది, అధిక సంఖ్యలో హాజరైన అయ్యప్ప స్వాములు, స్థానిక ప్రజలు భజనలు, కీర్తనలు పాడడుతూ భక్తి పారవశ్యంలో మునిగి తేలారు. అనంతరం వేలాది మందికి అన్నప్రసాద వితరణ చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ బాల్‌రాజ్ గుప్త, పరమేశ్వర్ గౌడ్‌తో పాటు పలువురు కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## 29నుంచి 31వరకు అలీప్‌కార్ట్ ఎగ్జిబిషన్

హైదరాబాద్, డిసెంబరు 27,ప్రభాతవార్త: అసోసియేషన్ ఆఫ్ లేడీ ఎంటర్ ప్రెన్యూయర్స్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో ఈనెల29నుంచి 31వరకు నెక్లెస్‌రోడ్‌లోని పీపుల్స్‌ప్లాజాలో "అలీప్‌కార్ట్"పేరుతో ఎగ్జిబిషన్ నిర్వహిస్తున్నట్లు సంస్థ వైస్ చైర్మన్ పి.జ్యోతిరావు, కార్యర్శి వి.శ్రీదేవి తెలిపారు. బుధవారం సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో కార్యక్రమానికి సంబంధించిన బ్రోచర్‌ను ఆవిష్కరించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ భారత ప్రభుత్వం సూక్ష్మ, చిన్న మధ్యతరహా పరిశ్రమలశాఖ సహకారంతో నిర్వహిస్తున్న ఈఎగ్జిబిషన్‌లో మహిళా ఎంటర్‌ప్రెన్యూయర్స్ కు సంబందించిన ఉత్పత్తులు ప్రదర్శన 72స్టాళ్లలో ఉంటాయన్నారు. ప్రారంభోత్సవానికి మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ డైరెక్టర్ హరిచందన, ఎంఎస్ఎంఈ అడిషనల్ డెవలప్‌మెంట్ కమిషనర్ డి.చంద్రశేఖర్, తెలంగాణ రాష్ట్ర ట్రేడ్ ప్రమోషన్ కార్పొరేషన్ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ ఈ.విష్ణువర్ధన్ తదితరులు హాజరవుతారని తెలిపారు. ఈసమావేశంలో అసోసియేషన్ సహాయ కార్యదర్శి పల్లవిజోషి, కోశాధికారి మహాలక్ష్మి, సభ్యులు అన్నపూర్ణ, పద్మావతి, శైలజ తదితరులు పాల్గొన్నారు.

## 6 గ్యారెంటీల ధరఖాస్తులను విజయవంతం చేద్దాం

మాడ్గుల, డిసెంబర్ 27 ప్రభాతవార్త: రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజా పాలన కార్యక్రమంలో భాగంగా అభయహస్తం 6 గ్యారెంటీలకు లబ్ధిదారుల నుంచి ధరఖాస్తులు స్వీకరించే కార్యక్రమాన్ని విజయవంతం చేద్దామని ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి తెలిపారు. మాడ్గుల మండలం పాత బ్రాహ్మణపల్లి, కొత్త బ్రాహ్మణపల్లి గ్రామాల్లో పర్యటించి కాంగ్రెస్ పార్టీ జెండావిష్కరణ గావించారు. కార్యక్రమంలో జెడ్పీ వైస్ చైర్మన్ ఠాకూర్ బాలాజీసింగ్, మండల కాంగ్రెస్ నాయకులు తదితరులు ఉన్నారు.


**IN THE COURT OF THE HON'BLE III ADDL. CHIEF JUDGE, CITY CIVIL COURT, AT: HYDERABAD**
**E.P. No. 100 of 2007**
**IN**
**O.P. No. 2324 of 2001**

Between:
APSFC, Mahabubnagar Branch ....Decree Holder
AND
M. Venkataramulu Goud and another .... Judgement Debtor

Notice to the Judgement Debtor i.e., M. Venkataramulu Goud, S/o. Bassanne Goud, R/o.2-3-70/39, Anantharam Nagar, Bagh Amberpet, Hyderabad-13.

Proclamation of Sale by the Decree Holder it is hereby informed to public at large that the following immovable property will be sold in public auction at 10.30 A.M. on 23.01.2024 in the Court premises.

Attached immovable property is:

**SCHEDULE OF PROPERTY**

All the premises bearing House No. 2-3-70/39 on Plot No.39 admeasuring 234.67 sq.yards or 198.18 sq mtrs., in Sy.No 282/1, 283/1,2,3,284 and 285 situated at Bagh Amberpet Village, Ward No.2, Block No.3, Municipal Corporation of Hyderabad and bounded by North: Plot No.38, South: Plot No.40, East: MCH Play Ground & West: 30' wide Road.

**By the order of Court**
**Sd/- Sri Challa Praveen Kumar, Advocate**
# Off: 2-1-340/16, 5th Floor, Sai Tara Towers, Beside Fever Hospital, Nallakunta, Nimboliadda,Hyderabad-500044- Ph No.9963672942


## ప్రజారంజక పాలన కాంగ్రెస్‌తోనే సాధ్యం

**శేరిలింగంపల్లి అసెంబ్లీ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి వి.జగదీశ్వర్‌గౌడ్**



వెస్ట్‌జోన్ కమిషనర్ కార్యాలయం ప్రాంగణంలో సోనియాగాంధీ,రేవంత్‌రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేసిన కాంగ్రెస్‌పార్టీ ఇంచార్జి జగదీశ్వర్‌గౌడ్

శేరిలింగంపల్లి, డిసెంబర్ 27ప్రభాతవార్త : ప్రజారంజక పాలన కాంగ్రెస్‌పార్టీతోనే సాధ్యమవుతుందని, శేరిలింగంపల్లి అసెంబ్లీ కాంగ్రెస్‌పార్టీ ఇంచార్జి వి.జగదీశ్వర్‌గౌడ్ అన్నారు. శేరిలింగంపల్లి వెస్ట్‌జోన్ కార్యాలయం ఆవరణలో ఆరుగ్యారంటీ పథకాల అమలును స్వాగతిస్తూ ఏఐసీసీ అధినేత్రి సోనియాగాంధీ, తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి అనుముల రేవంత్‌రెడ్డి చిత్రపటాలకు శేరిలింగంపల్లి నియోజక వర్గం కాంగ్రెస్‌పార్టీ ఇంచార్జి వి.జగదీశ్వర్‌గౌడ్ పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన నెలరోజుల్లోపే ఆరుగ్యారంటీ పథకాల అమలుకు శ్రీకారం చుట్టి పేద ప్రజలకు కాంగ్రెస్‌పార్టీ అండగా నిలుస్తుందన్నారు. కాంగ్రెస్ పార్టీ అవిర్భావ దినోత్సవం సందర్భంగా డిసెంబర్ 28వ తేది నుంచి ఆరుగ్యారెంటీలకు సంబందించిన దరఖాస్తులను స్వీకరించటం జరుగుతుందని ఆయన వెల్లడించారు. ప్రభుత్వం ఏర్పాటు చేసిన కేంద్రాలలో నేటి నుంచి జనవరి 6వ తేదిన వరకు దరఖాస్తులను తీసుకోవడం జరుగుతుందన్నారు. కాంగ్రెస్‌పార్టీ ప్రవేశపెట్టిన ఈ సదావకాశాన్ని ప్రజలందరూ సద్వినియోగం చేసుకునే విధంగా ప్రతి కార్యకర్త, ప్రతి వ్యక్తికి సహకరించాలని ఆయన పిలుపునిచ్చారు. నియోజక వర్గంలోని ఆయా బస్తీలు, కాలనీలు, ఏరియాలలో ప్రజలకు కాంగ్రెస్‌పార్టీ నాయకులు, కార్యకర్తలు ముందుండి దరఖాస్తులు చేసుకునే విధంగా సహకరించాలని, ప్రతి ఒక్కరూ ఆయా కేంద్రాలల్లో అందుబాటులో ఉండాలని దిశానిర్ధేశం చేశారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ సీనియర్ నాయకులు జెరిపేటి జైపాల్,హాఫీజ్‌పేట్ డివిజన్ కార్పొరేటర్ పూజిత జగదీశ్వర్‌గౌడ్, రఘునందన్‌రెడ్డి, గఫూర్,సాంబశివరావు,నాగేశ్వరరావు,శ్రీకాంత్,సయ్యద్ తహేర్‌హుస్సేన్,అక్బర్,వీరేశం గౌడ్,శేఖర్ ముదిరాజ్,బాలరాజ్,డివిజన్ అధ్యక్షులు మహిపాల్‌యాదవ్,సురేశ్, మాజీ కౌన్సిలర్ సునీతారెడ్డి, లక్ష్మి,శశిరేఖ,పార్వతి తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ భూములు ఎక్కడ కబ్జాలు జరిగాయో పూర్తి వివరాలు ఇవ్వండి : బండి రమేష్



సమావేశంలో మాట్లాడుతున్న బండి రమేష్

కెపిహెచ్‌బి కాలనీ, డిసెంబర్ 27, ప్రభాతవార్త : కూకట్‌పల్లి నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీని మరింత బలోపేతం చేసేందుకు ప్రతి కార్యకర్త కృషి చేయాలని కూకట్‌పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కంటెస్టెడ్ ఎమ్మెల్యే బండి రమేష్ అన్నారు. మంగళవారం రాత్రి కూకట్‌పల్లి నియోజకవర్గంలోని కెపిహెచ్‌బి కాలనీ రోడ్ నెంబర్ 1లో సీతార గ్రాండ్ హోటల్‌లో ఏర్పాటు చేసిన ముఖ్య నాయకులు, కార్యకర్తల సమావేశంలో బండి రమేష్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా బండి రమేష్ మాట్లాడుతూ రెండు మూడు నెలల్లోనే పార్లమెంట్ ఎన్నికలు రాబోతున్నాయని మరోసారి మల్కాజగిరి కాంగ్రెస్ పార్టీ పార్లమెంట్ అభ్యర్థిని గెలపించుకొని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి బహుమతిగా ఇద్దామని అన్నారు. జరిగిన గత అసెంబ్లీ ఎన్నికల్లో కష్టపడి పనిచేసిన నాయకులకు కార్యకర్తలకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. కూకట్‌పల్లి నియోజక వర్గంలో ప్రభుత్వ భూములు ఎక్కడ కబ్జాలు జరిగాయో వాటి పూర్తి వివరాలు సేకరించి నాయకులకు కార్యకర్తలకు వివరించారు. ప్రభుత్వం ఈ నెల 28 నుండి పాలన కార్యక్రమం ప్రారంభించనుందని ప్రతి నాయకుడు పాల్గొని సంబంధిత అధికారులకు నేరుగా ప్రజలకు ప్రభుత్వ పథకాలు అందే విధంగా కృషి చేయాలని పిలుపునిచ్చారు. పార్టీ కోసం కష్టపడి పనిచేసిన నాయకులకు అధిష్టానం ప్రత్యేక గుర్తింపు ఇవ్వనుందన్నారు. అదేవిధంగా నేడు కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవం ప్రతి డివిజన్‌లో జరుపుకుని కాంగ్రెస్ పార్టీ జెండాలను ఎగురవేయాలని తెలిపారు. మూసాపేట మున్సిపల్ కార్యాలయం సమీపంలో ఉదయం 9:30నిముషాలకు భారీ ఎత్తున పార్టీ జెండా ఆవిష్కరించబోతున్నామని నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలన్నారు. అదే రోజు మాజీ సీఎల్పీ నేత పి.జనార్థన్‌రెడ్డి వర్ధంతి వేడుకలు జరుగుతున్నాయని కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు ఘనంగా నివాళులర్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు సత్యం శ్రీరంగం, గాలి బాలాజీ, లక్ష్మయ్య, సతీష్ రెడ్డి గొట్టిముక్కల వెంకటేశ్వరరావు, తూము వేణు, తూము సంతోష్, గోపాల్‌రెడ్డి, ముక్తార్ హైమద్, విట్టల్‌రెడ్డి, ప్రతాప్‌రెడ్డి, కూకట్‌పల్లిలోని అన్ని డివిజన్‌ల అధ్యక్ష కార్యదర్శులు, అనుబంధ సంఘాల నేతలు, మహిళ నేతలు తదితరులు పాల్గొన్నారు.

## ఉస్మానియా ఆసుపత్రిలో తనిఖీలు



ఉస్మానియా ఆసుపత్రిలో తనిఖీలు చేస్తున్న హెచ్‌డిఎస్ చైర్మన్ ఆర్.వి.కరన్

గోషామహల్, డిసెంబర్ 27ప్రభాతవార్త: కరోనా పెరుగుతున్న నేపథ్యంలో ప్రభుత్వ పరంగా కట్టు దిట్టమైన చర్యలు చేపట్టడం జరుగుతుందని తెలంగాణ హెల్త్ అండ్ ప్యామిలీ వెల్ఫేర్ కమీషనర్, హెచ్.డి.ఎస్ చైర్మన్ ఆర్.వి.కరన్ అన్నారు. తాజా కోవిడ్ భాగంగా ఉస్మానియా ఆసుపత్రిని ఆయన సందర్శించారు. ఉస్మానియా ఆసుపత్రి సూపరిండెంటెంట్ డాక్టర్ బి.నాగేందర్,వైద్యాధికారుల తో కలిసి వార్డులను తనిఖీలు చేశారు. ఆసుపత్రిలోని అత్యవసర విభాగం,పార్మాసి విభాగాన్ని ఆపరేషన్ థియేటర్లను పరిశీలించారు. రేడియాలజీ విభాగంలో రోగులకు అందుతున్న సేవలను అడిగి తెలుసుకున్నారు.ఆసుపత్రిలో అందుతున్నసేవలను కమీషనర్ కరన్‌కు ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ బి.నాగేందర్ వివరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కరోనా కేసులు పెరుగుతున్న నేపథ్యంలో ఆసుపత్రి వైద్యులు,నర్సింగ్‌స్టాపు,సిబ్బంది అప్రమత్తంగా ఉండాలన్నారు.ముందు జాగ్రత్త చర్యగా ఆసుపత్రిలో ఐసోలేషన్ వార్డును ఏర్పాటు చేయడం జరిగిందన్నారు.కోవిడ్ జెఎన్-1 లక్షణాలతో కూడిన చాల తేలికపాటి రూపాంతరం చెందిందని, భయపడాల్సిన అవసరం లేదని ఉస్మానియా ఆసుపత్రి సూపరిండెంటెంట్ డాక్టర్ బి.నాగేందర్ తెలిపారు. మాస్క్ ధరించాలని సూచించారు.కాగా ఆసుపత్రి వైద్యాధికారులతో ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ బి.నాగేందర్ ఆసుపత్రి వైద్యులతోపాటు అధికారులతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. అనుమానం ఉన్న పేషంట్లకు మాత్రమే కరోనా పరీక్షలు నిర్వహిస్తున్నట్లు చెప్పారు.వారికి పూర్తి స్థాయిలో వైద్యం అందిస్తున్నట్లు తెలిపారు.

## కృత్రిమ మేధస్సు ఇతివృత్తంతో ఆసక్తికరంగా దేవుడు చేసిన బొమ్మ నాటక ప్రదర్శన



దేవుడుచేసిన బొమ్మ నాటకంలో ఒక దృశ్యం

రవీంద్రభారతి, డిసెంబరు 27 ప్రభాతవార్త : ఆధునిక సాంకేతిక రంగంలో సృష్టికి ప్రతిసృష్టి చేసేస్థాయికి చేరుకున్న మానవుడు మనిషి గొంతుని, ముఖాన్ని, ఆకారాన్ని కృత్రిమ మేధస్సు ద్వారా సృష్టిస్తున్న తరుణంలో ప్రఖ్యాత సాంస్కృతిక సంస్థ రసరంజని, హైదరాబాద్ రిపర్టరీ ప్రొడక్షన్స్ తెలుగు మొట్టమొదటిసారిగా ఈ ఇతివృత్తంతో దేవుడు చేసిన బొమ్మ నాటకాన్ని తెలుగులో 2002వ సంవత్సరంలోనే ప్రదర్శించి ఎన్నో అవార్డులు, రివార్డులు, విశేష ప్రశంసలు అందుకోవడంతోపాటు ఉత్తమ రచన, దర్శకత్వం, నటుడు, రంగాలంకరణలలో నాలుగు నంది అవార్డులూ కైవసం చేసుకొని 2004లో జాతీయ నాటకోత్సవాల్లో సైతం ప్రదర్శించి బహుళాదరణ పొందింది. రసజ్ఞులైన రంగస్థల నాటక ప్రియులు, ఔత్సాహిక ప్రేక్షకుల కోరికమేరకు రసరంజని రిపర్టరీ మనసును కదిలించే ఒక ప్రేమకథ, మనసున్న ఒక రోబో కథ శ్రీశైలమూర్తి రచన, మోహన సేనాపతి దర్శకత్వంలో రూపొందిన దేవుడు చేసిన బొమ్మ నాటకం రవీంద్రభారతి ప్రధాన మందిరంలో జి.శశిధర్, డా. శ్రీజ, కె.కె.రెడ్డి, రమణమూర్తి తదితరుల ప్రధాన పాత్రలో అద్భుత నటన ప్రదర్శింపబడి అధికసంఖ్యలో హాజరైన రంగస్థల నాటకప్రియులు, రసజ్ఞులైన ఔత్సాహికులు ప్రేక్షకులను ఎంతగానో ఆలరించి ఆకర్షించి ఆలోచింపజేసింది.

## సమాజాన్ని శాశ్వతంగా ప్రభావితం చేసిన బాపు

**ఎమ్మెల్సీ సిరికొండ మధుసూదనాచారి**



కార్టూనిస్ట్ బ్నింకు బాపు ఆత్మీయ పురస్కారాన్ని అందించిన దృశ్యం

చిక్కడపల్లి, డిసెంబరు 27 ప్రభాతవార్త: కళలు మానవీయ విలువలు కనుమరుగైపోతున్న నేటి కాలంలో సినిమాలు సమాజాన్ని ప్రభావితం చేస్తాయని తెలంగాణ శాసనసభ తొలి స్పీకర్, ఎమ్మెల్సీ సిరికొండ మధుసూదనాచారి అన్నారు. కళానిలయం సాంస్కృతిక సంఘ సేవా సంస్థ ఆధ్వర్యంలో ప్రముఖ దర్శకులు, చిత్రకారులు, చిత్రబ్రహ్మ బాపు 90వ జయంతి సందర్భంగా 'బాపు ఆత్మీయ పురస్కారాలు' ప్రదానోత్సవ కార్యక్రమం నిర్వాహక సంస్థ అధినేతలు ఎ.సురేందర్, ఎ.పుష్పలత ఆధ్వర్యంలో బుధవారం రాత్రి చిక్కడపల్లి శ్రీ త్యాగరాయ గానసభలో జరిగింది. ముఖ్యఅతిథిగా హాజరైన మధుసూదనాచారి ఈ పురస్కారాలను ప్రముఖ రచయిత, కార్టూనిస్ట్ బ్నిం(భమిడిపల్లి నరసింహమూర్తి), ప్రముఖ నటులు గుండు సుదర్శన్, ప్రముఖ నటులు సమీర్‌లకు అందించి గౌరవించారు. బాపు దర్శకత్వం వహించిన ముత్యాలముగ్గు, శ్రీరామరాజ్యం వంటి సినిమాలు తరతరాల పాటు ప్రజలను ప్రభావితం చేస్తాయన్నారు. బాపులాంటి దర్శకుల అవసరం నేడు ఉందన్నారు. ఉత్తమ ఉపాధ్యాయని, గాయని హైమావతి భీమన్న అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో కళాబ్రహ్మ, వంశీ ఆర్ట్ ఇంటర్నేషనల్ డాక్టర్ వంశీ రామరాజు, సినీనటులు జెఎల్.శ్రీనివాస్, విశ్వజనని ఫౌండేషన్ చైర్మన్ బొగ్గారపు బ్రహ్మనందం, నటశ్రీ డాక్టర్ గుంటి పిచ్చయ్య, సినీ ప్రొడ్యూసర్ వి.మురళీధర్, సంఘసేవాకులు డాక్టర్ కెవిబి.వసంతరాయలు తదితరులు పాల్గొన్నారు. జంటనగరాలకు చెందిన గాయనీగాయకులచే చిత్రగీతాంజలి కె.బాపిరాజు కరాఓకే సహకారంతో అద్భుతంగా గానవిభావరి కార్యక్రమం జరిగింది.

## వైభవంగా తెలంగాణ రాష్ట్ర సగర సంఘం

**నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకారోత్సవం**

**2024 ఫిబ్రవరి 29న ఢిల్లీలోని రామ్‌లీలా మైదానంలో జరిగే జాతీయ సగర మహాసభలో అధికసంఖ్యలో సగరులు పాల్గొనాలి : శ్రీభగీరథ పీఠాధిపతులు శ్రీ పురుషోత్తమానందపురి స్వామిజీ**



రాష్ట్ర సగరసంఘ రాష్ట్రాధ్యక్షుడు ఉప్పర శేఖర్‌సాగర్‌ను సత్కరిస్తున్న స్వామిజీ, జాజులశ్రీనివాస్‌గౌడ్, మారుతిసగర, హరికిషన్, తదితర సగర నాయకులు

రవీంద్రభారతి, డిసెంబరు 27 ప్రభాతవార్త : దేశంలోని సగరులంతా ఐకమత్యంతో మెలిగి సంఘటితంగా ఉండాలని, వచ్చే సంవత్సరం ఫిబ్రవరి 29న ఢిల్లీలోని రామ్‌లీలా మైదాన్‌లో జరిగే జాతీయ సగర మహాసభలో పాల్గొనాలని శ్రీ పురుషోత్తమానందపురి స్వామిజీ తన అభిభాషణలో పిలుపునిచ్చారు. బిసి సంక్షేమ సంఘం జాతీయాధ్యక్షుడు జాజుల శ్రీనివాస్‌గౌడ్ సగరులు అన్నిరంగాల్లో ఎదగాలన్నా, సమస్యలు పరిష్కారం కావాలన్నా ముందుగా రాజకీయం, ఆర్థికంగా ఎదగాలని, ప్రతీఒక్కరిలో నాయకత్వ లక్షణాలు పెంచుకోవాలని, కేవలం సంఘం నాయకులుగా కాక శాసనసభలో ప్రజాప్రతినిధిగా ప్రమాణస్వీకారం చేసే స్థితికి ఎదగాలని, పదవి కున్న పవర్ మరిదేనికీ లేదని స్పష్టం చేస్తూ రాజ్యాధికారం అందుకోలేని ఏకులమైన పోనుపోను కాలగర్భంలో కలిసిపోవడం ఖాయమని స్పష్టం చేశారు. తెలంగాణ రాష్ట్ర సగర సంఘం ఆధ్వర్యంలో రవీంద్రభారతి ప్రధాన మందిరంలో బుధవారం మధ్యాహ్నం రాష్ట్ర సంఘం నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకారోత్సవం వైభవోపేతంగా జరిగింది. మారుతీ సగర ప్రారంభోపన్యాసంలో ఎన్నో ఏళ్లుగా రెండు సంఘాలుగా కొనసాగుతున్న సగర సంఘాలను పరస్పర అవగాహనతో ఏకతాటిపైకి వచ్చి రాష్ట్రం మొత్తంగా ఒకే సంఘంగా ఏర్పాటు చేసుకొని ప్రజాస్వామ్య రీతిలో ఎన్నికలు నిర్వహించుకోవడం జరుగుతుందని, రాష్ట్రంలోని అన్ని కులసంఘాల్లో ఏకైక సంఘంగా నిలిచింది సగర సంఘ మొక్కటే, 3ఏళ్లపాటు కొనసాగుతుందని వివరిస్తూ ముందుగా తెలంగాణ రాష్ట్ర సగర నూతన పాలక కార్యవర్గ ఎన్నికల్లో విజయ సాధించిన రాష్ట్ర అధ్యక్షుడుగా ఉప్పర శేఖర సగర, ప్రధాన కార్యదర్శిగా సత్యం సగర, కోశాధికారిగా వడ్డకుండ కుమారిస్వామి సగరలతో ప్రమాణ స్వీకారం చేయించారు. అనంతరం ఉప్పర శేఖర సగర అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ముఖ్యఅతిథులుగా కర్ణాటక శ్రీ భగీరథ పీఠాధిపతులు శ్రీశ్రీశ్రీ పురుషోత్తమానందపురి స్వామీజీ, జాతీయ బిసి సంక్షేమ సంఘం జాతీయాధ్యక్షుడు జాజుల శ్రీనివాస్‌గౌడ్, విశిష్ట అతిథులుగా చిన్న శ్రీశైలం యాదవ్, మణిమంజరి సగర, ముత్యాల హరికిషన్ సగర, ఆంజనేయ సగర, శ్రీరామ సగర, దైవజ్ఞశర్మ తదితరులు పాల్గొనగా ఉప్పర శేఖర సగర అధ్యక్షోపన్యాసంలో సంఘం చేపట్టి, సగరులకు చేస్తున్న సేవలు, సమస్యల పరిష్కారం తదితర అంశాలను వివరిస్తూ రాష్ట్ర సంఘ నూతన కార్యవర్గంలో మొదటిదశలో 60మందితో రాష్ట్ర కమిటీలో ఆయా హోదాల ప్రకారం ప్రమాణ స్వీకారం చేయించడంతో పాటు యువజన సంఘాధ్యక్షుడుగా ప్రేమ్‌సగర, మహిళా సంఘాధ్యక్షురాలుగా స్రవంతి సగరలతో ప్రమాణ స్వీకారం చేయించగా, మారుతి సగర ముత్యాల హరికిషన్ సగరను గౌరవాధ్యక్షుడుగా, ఆంజనేయ, రామ సగరలను సలహాదారులుగా ప్రమాణం చేయించారు.

## మనస్పర్ధల కారణంగా చెరువులో పడి మహిళ ఆత్మహత్య

ఘట్‌కేసర్ రూరల్, డిసెంబర్ 27, ప్రభాత వార్త: కుటుంబ సభ్యుల మనస్పర్ధల కారణంగా గృహిణి చెరువులో పడి ఆత్మహత్యకు పాల్పడిన సంఘటన పోచారం ఐటీ కారిడార్ పోలీస్‌స్టేషన్ పరిధిలో బుధవారం చోటు చేసుకుంది.


**IN THE COURT OF XI JUNIOR CIVIL JUDGE: CCC: SECUNDERABAD**
**O.S.No. 946 of 2023**

Between:
**Sri. Pankaj Maloo & others ...Plaintiffs**
And
**The Mandal Revenue Officer & others ....Defendants**

To
**All concerned,**
Please take notice that in the above suit filed by the Plaintiffs against the Defendants seeking a relief to declare that the Plaintiff No.1 is the son and Plaintiff Nos.2 & 3 are the daughters who are the only legal heirs and representatives of the deceased Late Smt. Pushpa Devi Maloo who died on 10/10/2021 and Late Sri. Jaichand Lal Maloo who died on 01/04/2023 for legal status only and the same stands posted to **04/01/2024 at 10:30 AM** for appearance. If any person/s have any kind of objection whatsoever may appear on the said date. In default of your appearance either in person or through your counsel the matter will be heard and decided exparte.

(By order of the court)
**R.K. SUDHIR KUMAR**
**Advocate**
42, West Marredpally, Secunderabad - 500 026
**Ph: 040-27800671**



**IN THE COURT OF THE HON'BLE PRINCIPAL SENIOR CIVIL JUDGE :: RANGA REDDY DISTRICT :: AT L.B. NAGAR : RANGA REDDY DISTRICT**
**O. S. No. 376 OF 2022**

Between :
**SOHAN LAL CHOUDHARY ... PLAINTIFF**
AND
**1. M/s. CORE AND STRENTH (Pro) GYM & ANOTHER ...DEFENDANTS.**

To
1. **M/s. CORE AND STRENTH (Pro) GYM** Rep. by its Partner, Mr. Akash Singh, son of Vijaya Singh, R/o. H.NO.20-952, Papireddy Nagar Colony, Near Chanda Nagar, MMTS, Serilingampally, Ranga Reddy District.
2. **Mrs. VISALI YANAMBAKAM,** wife of Sarat Chandra Babu, R/o. H.No.74/1, 1st Floor, Laxmi Nagar Colony, Hydergauda, behind Ambience Fort, Rajendra nagar Mandal, R.R. District.

Sir,
Please Take Notice that the above named plaintiff filed a suit for eviction and recovery of arrears of rent in respect of plaint schedule property against both of you. The Hon'ble Court is posted the said matter for the appearance of both of you on **02.01.2024 at 10.30 am** either in person or through pleader. Failing which the matter will be decided as per law.

// By Order of the Court //
**Sd/- GULAM ASGHAR HUSSAIN KHAN And Associates**
**Advocates**
Off at:10-3-6, Flat No.104, 1st Floor, Sai Pethambaram Residency, East Marredpally, Secunderabad-500 026.
**Mobile: 99639 22395, 98851 68233**
**E-Mail: gahkhan@gmail.com**
**Counsel for Plaintiff**



**బహిరంగ ప్రకటన**

సాధారణ ప్రజానీకానికి ఇందుమూలముగా తెలియజేయునది మరియు ప్రకటించునది ఏమనగా మా క్లైంట్ తెలంగాణ రాష్ట్రం, హైదరాబాద్, బంజారాహిల్స్, రోడ్ నం.12 యొక్క వెనుక భాగం, షేక్‌పేట గ్రామం యొక్క సర్వే నం.లు 129/34 మరియు 129/35లోని రెండు కార్ పార్కింగ్ మరియు 3345 చదరపు అడుగుల విస్తీర్ణం F-బ్లాక్‌లో గ్రౌండ్ ఫ్లోర్‌లోని సెపరేట్ GHMC నం. 8-2-674/6 నుండి 10/F-104 (PTIN No.1100872142) కలిగిన ఫ్లాట్ నం. F-104 మొత్తం అదంతా కలిగి ఉన్న ఆ ఆస్తులు, దాని న్యాయబద్ధమైన యజమానులు **శ్రీ ధర్మేష్ కుమార్ గుప్తా** తండ్రి లేట్ శ్రీ RK గుప్తా మరియు **శ్రీమతి జ్యోతి గుప్తా** భర్త శ్రీ ధర్మేష్ కుమార్ గుప్తా నుండి విలువైన అమ్మక పరిగణన కొరకు కొనుగోలుకు ఉద్దేశించి ఉన్నారు. ఏ వ్యక్తి(లు) పైన పేర్కొన్న ఆస్తులకు సంబంధించి ఏ హక్కు, టైటిల్ లేదా ఆసక్తి ఉన్నట్లయితే వారి అభ్యంతరాలను ఈ ప్రచురణ యొక్క తేదీ నుండి 7 రోజులలోపుగా తెలియజేయవలెను. లేదా మా క్లైంట్ ఆప్షన్ ప్రకారం ఆ విధంగా లావాదేవీలు పూర్తి చేయబడతాయి. ఆపై తర్వాత వచ్చిన ఏవైనా అభ్యంతరాలు రద్దు చేయబడినట్లు పరిగణించబడతాయి.

**అక్షత్ సంఘీ మరియు ప్రణీతా సంఘీ**
**న్యాయవాదులు**
ఫ్లాట్ నం.302, వన్స్ టవర్స్, 3వ అంతస్తు, మహేష్‌నగర్ కాలనీ, చిరాగ్ అలీ లేన్, హైదరాబాద్-500001
సెల్ నం: 09963 102934
ఇ-మెయిల్: akshatsanghi@gmail.com



**బహిరంగ ప్రకటన**

సాధారణ ప్రజానీకానికి ఇందుమూలముగా తెలియజేయునది ఏమనగా **శ్రీమతి M. శ్వేత W/o. రాజ్ కుమార్ సాయి బాబా,** నివాసం: ఫ్లాట్ నం.22, తిరుమల సిటీ కాలనీ, రైల్వే గేట్ దగ్గర, వెంకటాపురం, తిరుమలగిరి, హైదరాబాద్- 500015 తాను రంగారెడ్డి జిల్లా, మల్కాజ్‌గిరి మండలం, GHMC అల్వాల్ సర్కిల్ క్రింద, అల్వాల్ గ్రామం, అల్వాల్, కానాజీగూడ వద్ద ఉన్న సర్వే నం.లు 357, 358 మరియు 359లోని ప్లాట్ నం.లు 93, 94, 95 P, 112 P, 113 మరియు 114పై 1-30-102/19 & 19/A నం.లు కలిగిన ఇంటిపై "రాజ్యలక్ష్మి రెసిడెన్సీ" పేరిట తెలిసిన భవనంలో అవిభాజ్య వాటా యొక్క 41.00 చదరపు గజాలు లేదా 34.27 చదరపు మీటర్లు విస్తీర్ణం గల భూమితో (1000.00 చ.గజాలు మొత్తంలో) బిల్ట్-అప్ ఏరియా 1368 చ.అడుగులతో (కామన్ ఏరియాలు & ఒక కార్ పార్కింగ్ ఏరియాతో కలుపుకొని) రెండవ అంతస్తులోని, సెమీ ఫినిష్డ్ ఫ్లాట్ నం.202 ఆ మొత్తం అంతకూ తానే స్వాధీన కర్త మరియు సంపూర్ణ యజమానిగా ఆమె ప్రకటిస్తున్నారు. మరియు ఆమె సేల్ డాక్యుమెంట్ నం.337/2009 తేది: 19.02.2009 మరియు సేల్ డీడ్ డాక్యుమెంట్ నం.1225/2010 తేది: 19.04.2010 యొక్క పైన పేర్కొన్న సదరు ఆస్తి రిజిస్టర్ అగ్రిమెంట్ అయినందున సేల్ డీడ్ మరియు విక్రయం యొక్క ప్రియర్ రిజిస్టర్డ్ అగ్రిమెంట్ పోగొట్టుకొన్నారు.
సదరు డాక్యుమెంట్లు దొరికినవారు, వారం రోజులలోగా ఈ దిగువ సంతకందారుని సంప్రదించవచ్చును మరియు వాటిని స్వాధీనపరచకోరుతున్నాము. ఏదైనా సంస్థ/ఎవరైనా వ్యక్తి/లు/ బ్యాంక్‌లు/ఆర్థిక సంస్థలు పైన పేర్కొన్న సదరు ఆస్తికి సంబంధించి ఏమైనా అభ్యంతరాలు, క్లైమ్, హక్కు, ఆసక్తి, ఏవిధమైన స్వభావం గల వివాదం అయినా అతడు/ఆమె/వారు ఈ ప్రకటన ప్రచురింపబడిన తేదీ నుండి ఏడు (7) రోజులలో అతని యొక్క/ఆమె యొక్క/వారి అభ్యంతరం క్లైమ్, హక్కు, టైటిల్, ఆసక్తి/వివాద వివరాలతో వాటిని నిరూపించగల డాక్యుమెంటరీ నిరూపణలతో దిగువ సంతకందారుని సంప్రదించవలెను. విఫలమైతే నా క్లైంట్ ఎటువంటి అభ్యంతరాలు/క్లైమ్‌లు/ ఎవరి యొక్క వివాద వివరాలు/వ్యక్తి/లు ఎవరి నుంచి ఏమీ లేవని నిర్ధారించి మరియు తర్వాత క్లైమ్‌లు లేదా వివాదాలు ఏమీ పరిగణించబడం జరగదని తెలియజేస్తున్నాను.

**ప్రసాదరావు అప్కారి,** న్యాయవాది
ఫ్లాట్ నం.103, కృష్ణారెడ్డి విల్లా, బ్లాక్-బి, ఇ.నం.1-11-271/D1/1038, గగన్‌విహార్ కాలనీ, భగవంతపురం, బేగంపేట, హైదరాబాద్,
ఇ-మెయిల్: advprasada.apkari@outlook.com
మొబైల్: 9582795964, 8106795964, 040-35941590



**IN THE COURT OF THE HON'BLE V SENIOR CIVIL JUDGE, CITY CIVIL COURT AT: HYDERABAD**
**I.A. No. 648 of 2023**
**IN**
**I.A. No. 267 of 2022**
**IN**
**O.S. No. 989 OF 2016**

Between:
**Kurukuntla Buchaiah ...Petitioner/ Petitioner/Defendant**
AND
**P. Narsing Rao ...Respondent/Respondent/Plaintiff**

To,
P. Narsing Rao, S/o. Late P. Sailu, Aged 41 years, R/o. 3-6-188/45, Hyderguda, Hyderabad -29. ...Respondent/Plaintiff

**NOTICE OF HEARING**

Take notice that I.A. No. 267 of 2022 in O.S. No. 989 of 2016 has been filed to set aside the exparte judgment and decree dated 24.08.2017 passed in O.S.No. 989 of 2016 on the file of the Hon'ble V Senior Civil Judge, City Civil Court at Hyderabad. The Hon'ble Court in I.A. No. 648 of 2023 vide order dated 20.12.2023 was pleased to order substitute service of notice to Respondent/Plaintiff, i.e you. Hence, take notice the matter now stands posted on 11.01.2024. If you fail to appear either in persons or authorized representative or through an Advocate, the matter will be heard ex-parte.

//BY ORDER OF THE COURT//
**T. SURYA SATISH,**
**M. PRASANNA**
**Advocates**
Unit No 12, 1st Floor, Maitri Arcade, Ranigunj, Secunderabad.
**Mobile: 9849034027, +91 81063 93306**



**BEFORE THE DEBTS RECOVERY TRIBUNAL - II,AT: TRIVENI COMPLEX, 1st FLOOR, ABIDS, HYDERABAD**
**OA NO 775 OF 2022.**

Between:
UNION BANK OF INDIA ...APPLICANTS
AND
M/S GSR ELECTRRICALS ....DEFENDANTS

SUMMONS BY WAY OF PAPER PUBLICATION

To,
1. (D4) . TALLURI ACHYUTA RAMAIAH
S/of Shri Kotaiah, Major
P No: 68, Sardar Patel Nagar
IDA Phase 2, Jeedimatla
HYDERABAD 500055.

Please take the summons in the above O.A. No. 775 of 2022 filed by the applicant for recovery of money of Rs. 1,89,80,849.47 against you. The Hon'ble Tribunal has ordered summons to you by way of paper publications in "VARTHA" daily news paper and posted matter to 23-01-2024. In accordance with sub-section (4) of section 19 of the Act, you, the Defendants are directed as under:

i) To show cause within thirty days of the service of summons as to why relief prayed for should not be granted;ii) To disclose particulars of properties or assets other than properties and assets specified by the applicant under serial number 3A of the original application;
iii) You are restrained from dealing with or disposing of secured assets or such other assets and properties disclosed under serial number 3A of the original application, pending hearing and disposal of the application for attachment of properties;
iv) You shall not transfer by way of sale, lease or otherwise, except in the ordinary course of his business any of the assets over which security interest is created and/ or other assets and properties specified or disclosed under serial number 3A of the original application without the prior approval of the Tribunal;
v) You shall be liable to account for the sale proceeds realized by sale of secured assets or other assets and properties in the ordinary course of business and deposit such sale proceeds in the account maintained with the bank or financial institutions holding security interest over such assets.

You are hereby required to show cause on **23-01-2024** at 10:30 A.M. at Debts Recovery Tribunal-II, Ist Floor, Triveni Complex, Abids, Hyderabad-500 001 in person or by an advocate duly instructed as to why the relief prayed for should not be granted.

Take notice that in case of default, the application will be heard and determined in your absence.

Given under my Hand and Seal of the Tribunal on this the 27th day of December, 2023,

**By Order of the Tribunal**
**Signature of the Officer Authorized to issue summons**

## ప్రజలకు ఇబ్బందులు కలుగకుండా బ్రిడ్జి నిర్మాణ పనులు : ఎమ్మెల్యే బలాల



మూసీపై నూతన బ్రిడ్జి ప్రాంతాన్ని పరిశీలిస్తున్న ఎమ్మెల్యే బలాల తదితరులు

**మలక్‌పేట, డిసెంబర్ 27 ప్రభాతవార్త :** ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు కలుగకుండా మూసారాంబాగ్ మూసీ నదిపై బ్రిడ్జి నిర్మాణ పనులు చేపడతామని మలక్‌పేట నియోజకవర్గ ఎమ్మెల్యే అహ్మద్ బలాల పేర్కొన్నారు. మూసీ నదిపై నిర్మించనున్న నూతన బ్రిడ్జి మూలంగా తమ నివాసాలను కోల్పోవలసి వస్తుందని స్థానిక వర్గో సంక్షేమ సంఘం ప్రతినిధులు ఎమ్మెల్యే బలాల దృష్టికి తీసుకురావడంతో బుధవారం ఎమ్మెల్యే బలాల సంబంధిత అధికారులు, బాధితులతో కలిసి బ్రిడ్జి నిర్మాణ ప్రాంతాన్ని పరిశీలించారు. నూతనబ్రిడ్జి మూలంగా సుమారు 40 భవనాలు ప్రభావితమవుతాయని తమ ఆస్తులను కోల్పోవలసి వస్తుందని, నూతన బ్రిడ్జి నిర్మాణ నమూనాను మార్చాలని బాధితులు, సంక్షేమ సంఘం ప్రతినిధులు ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చారు. వెంటనే ఎమ్మెల్యే స్పందించి స్థానిక ప్రజలకు ఇబ్బందులు కలుగకుండా, వారి ఆస్తులకు నష్టం వాటిల్లకుండా నూతన బ్రిడ్జి నిర్మాణం నమూనాను మార్చాలని సంబంధిత అధికారులకు సూచించారు. దీంతో ఉన్నతాధి కారుల దృష్టికి తీసుకెళ్లి చర్యలు తీసుకుంటామని ఎమ్మెల్యే బలాలకు అధికారులు తెలియజేయడంతో జనవరి 3వ తేదీన మరల ఇదే ప్రాంతంలో నూతన బ్రిడ్జి నిర్మాణ నమూనా గురించి సమీక్షిస్తామని ఎమ్మెల్యే పేర్కొన్నా రు. ఈ కార్యక్రమంలో ప్రాజెక్ట్స ఇఇ గోపాల్, సంక్షేమ సంఘం నాయకులు రాజశేఖర్, నిరంజన్, సాగర్, ధనుంజయ, రవీందర్‌రెడ్డి, అశోక్, ప్రకాశం, దశరథ్‌గౌడ్, హమీద్, అన్సారి, నాయకులు కనుకుల రవీందర్‌రెడ్డి పాల్గొన్నారు.

## ఆరు గ్యారంటీల అమలుకు శ్రీకారం

**తుర్కయంజాల్, డిసెంబరు 27 ప్రభాతవార్త :** తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకొచ్చిన ఆరు గ్యారంటీల అమలుకు ప్రజాప్రతినిధులు, అధికారులు శ్రీకారం చుట్టారు. తుర్కయంజాల్ మున్సిపాలిటీ పరిధిలో నేటినుంచి ప్రత్యేక కార్యాచరణ చేపట్టినట్లు కమిషనర్ శ్రీకాంత్ తెలిపారు. ఈ కార్యక్రమం అమలుపై సిబ్బందితో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. వచ్చే నెల 6వ తేదీ వరకు 8 రోజుల పాటు ఉదయం 8.00 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు తిరిగి మ.2 నుంచి సాయంత్రం 6 వరకు ప్రభుత్వ గ్యారంటీలు అయిన మహాలక్ష్మి, రైతు భరోసా, గృహ జ్యోతి, ఇందిరమ్మ ఇండ్లు, చేయూత పథకాలకు లబ్ధిదారుల నుంచి దరఖాస్తులు స్వీకరిస్తామన్నారు. ఇందులో భాగంగా ఇంటింటికి ఒక దరఖాస్తు ఫారం మున్సిపాలిటీ సిబ్బంది అందిస్తారని తెలిపారు. ఫారం అందని వారు పక్షమున సంబంధిత వార్డు సెంటర్‌లో తీసుకోవచ్చున్నారు.

## అభివృద్ధి పనులపై సమీక్ష : శాంతిశేఖర్



అధికారులతో మాట్లాడుతున్న కార్పోరేటర్ శాంతి సాయిజన్ శేఖర్

**నాచారం, డిసెంబర్ 27 ప్రభాతవార్త:** అభివృద్ది పనులపై జీహెచ్ఎంసీ ఇంజనీరింగ్ అధికారులతో నాచారం కార్పోరేటర్ శాంతి సాయిజన్ శేఖర్ సమీక్ష నిర్వహించారు. అంబేద్కర్ విగ్రహంవద్ద రూ.94లక్షల వ్యయంతో నిర్మించనున్న అభివృద్ది పనులను ప్రారంభించాలని, శాంతి గార్డెన్ వద్ద రూ.30లక్షల రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపనకు, ఎర్రగుంటవద్ద ఎస్సీ,ఎస్టీ కమ్యూనిటీహాల్ నిర్మాణపనులను చేపట్టాలని కార్పోరేటర్ సూచించారు. హనుమాన్ నగర్‌లో నిర్మిస్తున్న సామాజిక భవన నిర్మాణాన్ని త్వరగా పూర్తి చేయాలని, అంబేద్కర్ యువజన సంఘం భవనాన్ని ప్రారంభించేలా చూడాలని అధికారులను ఆదేశించారు. నేడు జరుగబోయే ప్రజా పాలన కార్యక్రమానికి అధికారులు సరైన ఏర్పాటు చేసి ప్రజలకు ఇబ్బందులు కలుగకుండా చూడాలని ధరఖాస్తు చేయడానికి వచ్చిన ప్రతి ఒక్కరితో మర్యాదపూర్వకంగా మాట్లాడాలని కార్పోరేటర్ అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో డీఈ రూపా, ఏఈ లింగారావు, వర్క్ఇన్స్‌పెక్టర్ విజయ్ కుమార్, బీఆర్ఎస్ నాయకులు సాయిజన్ శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా పాలన కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలి : ఎమ్మెల్యే అహ్మద్ బలాల

**మలక్‌పేట, డిసెంబర్ 27 ప్రభాతవార్త :** నూతన ప్రభుత్వం చేపడుతున్న ప్రజాపాలన కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని మలక్‌పేట నియోజకవర్గ ఎమ్మెల్యే ఎమ్మెల్యే అహ్మద్ బలాల పేర్కొన్నారు. బుధవారం మలక్‌పేట సర్కిల్-6 కార్యాలయంలో డిప్యూటీ కమిషనర్ జయంత్ ఆధ్వర్యంలో అధికారులతో ఏర్పాటు చేసిన సమీక్షా సమావేశంలో ఎమ్మెల్యే బలాల ముఖ్య అతిథిగా విచ్చేసారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజా పాలన కార్యక్రమం గురువారం ప్రారంభమై జనవరి 6వ తేదీ వరకు కొనసాగుందని తెలిపారు. అర్హులైన ప్రతి ఒక్కరూ ప్రజా పాలన కార్యక్రమంలో దరఖాస్తులు సమర్పించి సద్వినియోగం చేసుకోవాలని కోరారు. వివిద శాఖల అధికారులు నియోజకవర్గంలోని అన్ని డివిజన్లలో పర్యటించి ఆరు పథకాలకు సంబంధించి దరఖాస్తులు తీసుకోవాలని సూచించారు. అదేవిధంగా అధికారులు, డివిజన్ కార్పొరేటర్లు ప్రజలకు అందుబాటులో ఉండి ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా చూసుకోవాలని కోరారు. మలక్‌పేట సర్కిల్-6 కార్యాలయం స్పెషల్ అధికారి ఎ.కృష్ణ మాట్లాడుతూ దరఖాస్తులు చేసుకున్న ప్రతి ఒక్కరికీ రసీదులు ఇవ్వనున్నట్లు వివరించారు. ఆరు గ్యారంటీలు కాకుండా ఇంకా ఏమైన సమస్యలుంటే వాటి దరఖాస్తులు కూడా స్వీకరించాలని అధికారులకు సూచించారు. డిప్యూటీ కమిషనర్ జయంత్ మాట్లాడుతూ మైనార్టీలు అధికంగా ఉన్న చోట ఉర్దూలో కూడా ఫారాలు ఇవ్వాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## డివిజన్ అభివృద్ధికి కృషి : బొక్క భాగ్యలక్ష్మి



అభివృద్ధి పనులను ప్రారంభిస్తున్న కార్పొరేటర్ భాగ్యలక్ష్మి

**మలక్‌పేట, డిసెంబర్ 27 ప్రభాతవార్త :** మూసారాంబాగ్ డివిజన్ అభివృద్ధికి అన్ని విధాలుగా కృషిచేస్తామని డివిజన్ కార్పొరేటర్ బొక్క భాగ్యలక్ష్మి పేర్కొన్నారు. డివిజన్‌లోని కృష్ణతులసినగర్‌లో రూ. 16లక్షలతో నిర్మించనున్న సిసి రోడ్డు నిర్మాణ పనులను ఆమె ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అభివృద్ధి పనులలో నాణ్యత ప్రమాణాలు పాటించాలని పనులు త్వరగా పూర్తి చేయాలని సంబంధిత సిబ్బందికి సూచించారు. త్వరలో డివిజన్‌లో మరిన్ని అభివృద్ధి పనులు చేపట్టడదానికి ప్రణాళికలను రూపొందిస్తామని తెలిపారు. అభివృద్ధి, సంక్షేమమే తమ ధ్యేయమన్నారు. ఈ కార్యక్రమంలో సైట్ ఇంజనీర్ ఏడుకొండలు, స్థానికులు కొంగర ప్రవీణ్, యాదగిరి సురేందర్, శశికాంత్, కిరణ్, సంతోష్, విశాల్, దినేష్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా పాలన ఏర్పాట్లపై సమీక్ష : లక్ష్మారెడ్డి



ప్రజాపాలనపై అధికారులతో సమీక్ష నిర్వహిస్తున్న ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి

**ఉప్పల్, డిసెంబరు 27 ప్రభాతవార్త :** ప్రజాపాలన కార్యక్రమానికి అధికారులు పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి అధికారులకు సూచించారు. ఈ మేరకు బుధవారం ఉప్పల్ సర్కిల్ కార్యాలయంలో ఉప్పల్ నియోజకవర్గంలోని ఉప్పల్, కాప్రా సర్కిల్ అధికారులు, కార్పొరేటర్లతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి మాట్లాడుతూ నియోజకవర్గంలోని అన్ని డివిజన్‌లలో రేపటి నుంచి ప్రజాపాలన కార్యక్రమం ప్రారంభమవుతుందని, వార్డు కార్యాలయాలు, కమ్యూనిటి హాల్స్‌లో కేంద్రాలు ఏర్పాటు చేసి ప్రజల నుంచి దరఖాస్తులు స్వీకరిస్తారని తెలిపారు. పేదలు ఉచిత కరెంట్‌తోపాటు, గ్యాస్, పింఛన్లు, కొత్తరేషన్ కార్డులు, మహాలక్ష్మి, రైతు భరోసా, ఇందిరమ్మ ఇండ్లు, గృహ జ్యోతి, చేయూతపథకాలను దరఖాస్తులు స్వీకరిస్తారని నిర్ణయించిన కేంద్రాల వద్ద ప్రజలు దరఖాస్తులు ఇవ్వాలని కోరారు. అధికారులు ప్రజలకు ఇబ్బంది లేకుండా పనులు చేయాలని, అధికారులను తాను ఎటువంటి ఇబ్బందులకు గురిచేయనని పేర్కొన్నారు. ప్రజలకు మౌళిక సదుపాయాలు అందించడమే ధ్యేయంగా ముందుకు సాగాలని కోరారు. కార్యక్రమంలో ప్రత్యేక అధికారులు, అడిషనల్ కమిషనర్ డి.జయరాజ్ కేనడీ, చీఫ్ ఫైనాన్షియల్ అడ్వయిజర్ ఎన్.లక్ష్మి, ఉప్పల్, డిసిలు బి.శ్రీనివాస్, పి.ముకుందరెడ్డి, కార్పొరేటర్లు బన్నాల గీత, ఎం.రజితరెడ్డి, కక్కిరేణి చేతన, శాంతి, ప్రభుదాస్, శ్రీదేవి, పలువురు అధికారులు, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే మల్‌రెడ్డికి శుభాకాంక్షల వెల్లువలు



ఎమ్మెల్యే మల్రెడ్డికి శుభాకాంక్షల తెలుపుతున్న నాయకులు, కార్యకర్తలు

**తుర్కయంజాల్, డిసెంబరు 27 ప్రభాతవార్త :** ఇబ్రహీంపట్నం నియోజకవర్గ నూతన ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డికి శుభాకాంక్షలు వెల్లువెత్తుతున్నాయి. తుర్కయంజాల్ మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కొంతం వెంకట్‌రెడ్డి (జానీ) రైతు సేవా సహకార సంఘం డైరెక్టర్ చాపల యాదగిరి ఆధ్వర్యంలో నాయకులతో కలిసి ఎమ్మెల్యే రంగారెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేసి, శాలువా కప్పి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రజలకు ఇచ్చిన హామీలన్నీ నెరవేర్చాలనే ఉద్దేశంతో కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి, ఉప ముఖ్యమంత్రి మల్లు బట్టి విక్రమార్కు, ఇతర మంత్రివర్గ సహచరుల చేతుల మీదుగా డిసెంబర్ 28న ప్రజా పాలన కార్యక్రమం ప్రారంభమవుతుంది. మాలక్ష్మి, రైతు భరోసా, ఇందిరమ్మ ఇండ్లు, గృహ జ్యోతి, చేయూత పథకాల లబ్ధి కొరకు, ఆరు గ్యారంటీ పథకాలకు సంబంధించిన అప్లికేషన్స్ చేసుకోవచ్చున్నారు. ఈ ప్రజా పాలన కార్యక్రమంలో దరఖాస్తులు చేసుకోవచ్చని ఈ కార్యక్రమంద్వారా పేదలకు న్యాయం జరుగుతుందన్నారు. కార్యకర్తల కృషివల్లే ఇబ్రహీంపట్నంలో కాంగ్రెస్ పార్టీని, తనను అఖండ మెజార్టీతో గెలిపించారని ఆనందం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఎల్‌బినగర్‌లో ప్రజలనుండి దరఖాస్తులు తీసుకోవడానికి 44 కేంద్రాలు ఏర్పాటు

**ఎల్.బి.నగర్, డిసెంబర్ 27 ప్రభాతవార్త:** ప్రజాపాలన కార్యక్రమాన్ని అమలు చేయడంలో భాగంగా గురువారం నుంచి ప్రారంభం కానున్న ఆరు గ్యారెంటీలను అమలు చేసే క్రమంలో దరఖాస్తులను స్వీకరించడానికి ఎల్బీనగర్ నియోజకవర్గంలోని 11 డివిజన్లో 44 కేంద్రాలను అధికారులు ఏర్పాటు చేస్తున్నారు. ఒక్కొక్క డివిజన్లో 4 కేంద్రాలను ఏర్పాటు చేయడంతో పాటు మొత్తం 8 మంది సభ్యులు దరఖాస్తులు ఇవ్వడానికి తీసుకోవడానికి అందుబాటులో ఉంటారు. తెలంగాణ రాష్ట్రంలో ఏర్పడిన నూతన ప్రబుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజాపాలన కార్యక్రమంలో భాగంగా 6 గ్యారంటీలను సమర్ధవంతంగా అమలు చేయడంలో భాగంగా మహాలక్ష్మి, రైతు భరోసా, గృహజ్యోతి, ఇందిరమ్మ, ఇండ్లు చేయూత, యువవికాసం పథకాలకు సంబంధించి గురువారంనుంచి దరఖాస్తులు స్వీకరించిన ఉంది. ఒక్కొక్క డివిజన్లో 4 కేంద్రాలను ఏర్పాటు చేస్తున్నామని ఆయా ప్రాంతాల్లో దరఖాస్తులను తీసుకొని వాటిని నింపి కేంద్రాలలో అందజేయాలని జిహెచ్ఎంసి అధికారులు సూచించారు.

## అందరి సమిష్టి కృషి వల్లే బిఆర్ఎస్‌కు అఖండ విజయం : ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి



కృతజ్ఞతా సభలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి

**వనస్థలిపురం, డిసెంబర్ 27 ప్రభాతవార్త :** గత ఎల్.బి.నగర్ నియోజకవర్గ అసెంబ్లీ ఎన్నికల సమయంలో భారాస పార్టీ అభ్యర్థి దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి విజయంకోసం అహర్నిశలు కృషి చేసిన నేపథ్యంలో బుదవారం జివిఎస్ఆర్ గార్డెన్స్‌లో ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి ఆధ్వర్యంలో కృతజ్ఞత కార్యక్రమం నిర్వహించారు. దానిలో బాగంగా సుధీర్‌రెడ్డి మాట్లాడుతూ కార్యకర్తలకు ఎల్లప్పుడూ అందుబాటులో వారి యొక్క సమస్యలు పరిష్కారం చేస్తామని తెలిపారు. నియోజకవర్గ అభివృద్దే తన లక్ష్యమని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీలు ఎగ్గే మల్లేశం, దయానంద్‌గుప్తా, ఎల్.బి.నగర్ భారస పార్టీ ఇంచార్జి ముద్దగోని రామ్మోహన్‌గౌడ్, నియోజకవర్గ పరిధిలోని మాజీ కార్పొరేటర్లు, సీనియర్ నాయకులు, ఉద్యమకారులు, పలు విభాగాల చైర్మన్లు, ధర్మకర్తలు, డివిజన్ తాజా, మాజీ అధ్యక్షులు, మహిళా అధ్యక్షురాళ్లు, నాయకులు, కార్యకర్తలు, మహిళలు, కార్యవర్గ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



రాచకొండ కమిషనరేట్ నూతన సిపి సురేష్‌బాబును మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలియజేస్తున్న ఉమ్మడి రంగారెడ్డి జిల్లా డీసీసీబీ చైర్మన్ కొత్తకుర్మ సత్తయ్య (ప్రభాతవార్త, తుర్కయాంజాల్)

## ప్రభుత్వ పథకాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి : ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి



సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి

**ఎల్.బి.నగర్, డిసెంబర్ 27 ప్రభాతవార్త:** ప్రబుత్వ పథకాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఎల్బీనగర్ ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రబుత్వం ప్రజాపాలన కార్యక్రమంలో భాగంగా ఎల్‌బినగర్ జోనల్ కార్యాలయంలో బుధవారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సుధీర్‌రెడ్డి మాట్లాడుతూ అభయహస్తం గ్యారంటీల దరఖాస్తుల స్వీకరణ కార్యక్రమం డిసెంబర్ 28 నుంచి జనవరి 6వ తేదీ వరకు ఉంటుందని తెలిపారు. ఆరు పథకాల్లో బాగంగా మహాలక్ష్మీ, గృహజ్యోతి, రైతు భరోసా, యువవికాసం, చేయూత, ఇందిరమ్మ ఇండ్లు పథకాల కోసం తెల్ల రేషన్‌కార్డు ఉన్న వారు, లేనివారు కూడా దరఖాస్తు చేసుకోవచ్చని అన్నారు. అర్హులైన పేద ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ సమావేశంలో ఎమ్మెల్సీలు బొగ్గారపు దయానంద్‌గుప్తా, ఎగ్గే మల్లేశం, కార్పొరేటర్లు ధర్పల్లి రాజశేఖర్‌రెడ్డి, నాయకోటి పవన్‌కుమార్, రంగ నరసింహాగుప్త, చింతల అరుణసురేందర్‌యాదవ్, లచ్చిరెడ్డి, జీవన్‌రెడ్డి, వెంకటేశ్వర రెడ్డి, సుజాతనాయక్, జీహెచ్ఎంసీ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## మాస్కులు ధరించి కరోనాను తరమాలి : అనిల్

**నేరెడ్‌మెట్, డిసెంబర్27 ప్రభాతవార్త:** కరోనాను తరమాలంటే ప్రతి ఒక్కరు మాస్కులు విధిగా ధరించాలని ప్రముఖ సంఘసేవకులు శేర్ల అనిల్ పేర్కొన్నారు. నేటిలక్ష్యం సర్వమత సేవాసమితి కార్యాలయంలో అధ్యక్షులు శివకుమార్ ఆధ్వర్యంలో చేపట్టిన క్రిస్మస్ వేడుకల్లో ఆయన ముఖ్య అతిధిగా విచ్చేసి కేక్ కట్‌చేసారు. అనంతరం మాస్కులను పంపిణీ చేసారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కరోనా విజృంభిస్తున్న తరుణంలో విధిగా ప్రతి ఒక్కరు మాస్కులను ధరించాలని, అంతేకాకుండా మాస్కులు ధరించాలని అవగాహన సదస్సులను ఏర్పాటు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో శివకుమార్, అహ్మద్, అమర్జిత్‌సింగ్, ఎస్.రెడ్డి, గుర్మీత్, నారాయణ రెడ్డి, రేణుక, జ్యోతి, ధనలక్ష్మి, మతాలకు సంబంధించిన వ్యక్తులు పాల్గొన్నారు.

## నియోజకవర్గంలోని ప్రతి కార్యకర్తకు అండగా ఉంటా : ఎమ్మెల్యే సబితారెడ్డి



ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డిని కలిసిన నాయకులు

**ఎల్.బి.నగర్, డిసెంబర్ 27 ప్రభాతవార్త:** ఎన్నికల్లో తన గెలుపుకు సహకరించిన ప్రతి కార్యకర్తకు అండగా ఉంటానని మహేశ్వరం ఎమ్మెల్యే సబితాఇంద్రారెడ్డి పేర్కొన్నారు. మహేశ్వరం నియోజకవర్గ బిఆర్ఎస్ ప్రధానకార్యదర్శి మురుకుంట్ల అరవింద్‌శర్మ ఆధ్వర్యంలో ఆర్కేపురం డివిజన్ పార్టీ నాయకులు, కార్యకర్తలు కలిసి ఎంపీ ఎన్నికల్లో అనుసరించిన వ్యూహాలపై చర్చించారు. ఈ సందర్భంగా సబితాఇంద్రారెడ్డి మాట్లాడుతూ ఎన్నికల్లో ఇచ్చిన వాగ్దానాల మేరకు నియోజకవర్గంలోని పనులను దశలవారీగా పూర్తి చేస్తానని తెలిపారు. వారంలో మూడు రోజులు కార్యకర్తల ఇంటి వద్ద కెళ్ళి కలుసుకొని వారి సమస్యలు తెలుసుకుంటానని తెలిపారు. రాబోయే ఎంపీ ఎన్నికల్లో రెట్టింపు ఉత్సాహంతో పనిచేసి భారీ మెజార్టీతో గెలిపించుకుందామని తెలిపారు. ఈ కార్యక్రమంలో న్యాలకొండ శ్రీనివాస్ రెడ్డి, లింగస్వామిగౌడ్, కొంద్ర శ్రీనివాస్, శ్రీమన్నారాయణ, జాహిద్, జగన్, భాలుశ్రీ, కంచర్ల శేఖర్, పెంబర్తి శ్రీనివాస్, వాజిద్‌పటేల్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.



విశ్వ హిందు పరిషత్ అధ్వర్యంలో శ్రీశైవ క్షేత్ర పీఠము ప్రాంతీయ కార్యాలయం ప్రారంభోత్సవ కార్యక్రమానికి కొత్తపేట డివిజన్ కార్పొరేటర్ నాయికోటి పవన్‌కుమార్‌ని ఆహ్వానిస్తున్న నిర్వాహకులు (ఎల్.బి.నగర్ ప్రభాతవార్త)

## ప్రభుత్వ ఆరు గ్యారెంటీలను సమర్ధవంతంగా అమలు చేస్తాం : జిహెచ్ఎంసి అధికారులు



సమావేశంలో పాల్గొన్న అధికారులు

**ఎల్.బి.నగర్, డిసెంబర్ 27 ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్ర ప్రబుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 6 గ్యారంటీలను సమర్ధవంతంగా అమలు చేసేందుకు పటిష్ట చర్యలు చేపట్టినట్లు జిహెచ్ఎంసి అధికారులు తెలిపారు. ప్రజాపాలన కార్యక్రమాన్ని అమలు చేయడంలో భాగంగా బుధవారం ఎల్బీనగర్ జోనల్ కార్యాలయంలో ఆరు పథకాలకు సంబంధించి అమలు చేసే విధానం గురించి సమావేశం నిర్వహించారు. ఎల్బీనగర్ జోన్ పరిధిలోని ప్రతి వార్డుకు 4 లొకేషన్లను ఏర్పాటు చేసి ఒక్కొక్క లొకేషన్లో ఒక టీంలీడర్ మరియు ఒక సభ్యుడిని అందుబాటులో ఉంచుతామని తెలిపారు. ప్రతి లొకేషన్‌లో 4 కౌంటర్లు ఏర్పాటు చేస్తామని రెండు కౌంటర్లు మహిళల కోసం ఒక కౌంటర్ జనరల్ మరొక కౌంటర్ ఇతర అభ్యర్ధనలు స్వీకరించడానికి ఏర్పాటు చేస్తామన్నారు. ప్రతి సెంటర్‌వద్ద మంచినీరు, టెంట్లు, సౌండ్ సిస్టం తదితర సౌకర్యాలను ఏర్పాటు చేస్తామన్నారు. ఫెడరేషన్ సభ్యులు ఒకరోజు ముందుగానే దరఖాస్తులను షెడ్యూల్ ప్రకారం ఆ కాలనీ సభ్యులకు అందజేస్తారని కౌంటర్ ఉదయం 8 గంటల నుంచి సాయంత్రం ఐదు గంటల వరకు అందుబాటులో ఉంటుందని తెలిపారు. తెలంగాణ ప్రభుత్వం చేపడుతున్న ప్రజాపాలన కార్యక్రమాన్ని సజావుగా నడపడానికి ఎల్బీనగర్ జోనల్ కమిషనర్ అధికారులను ఎప్పటికప్పుడు సలహాలు సూచనలు అందజేసి కార్యక్రమాన్ని విజయవంతంగా ముందుకు తీసుకు వెళ్తారని తెలిపారు. ఈ సమావేశంలో ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి, ఎమ్మెల్సీ బొగారపు దయానంద్‌గుప్తా, ఎగ్గే మల్లేశం, కార్పొరేటర్లు కార్పొరేటర్లు ధర్పల్లి రాజశేఖర్‌రెడ్డి, నాయకోటి పవన్‌కుమార్, రంగ నరసింహాగుప్త, చింతల అరుణసురేందర్‌యాదవ్, లచ్చిరెడ్డి, జీవన్‌రెడ్డి, వెంకటేశ్వరరెడ్డి, సుజాత నాయక్, అడిషనల్ కమిషనర్ సి.చంద్రకాంత్‌రెడ్డి, ఉపకమిషనర్ రవికుమార్ పలు విభాగాల అధికారులు పాల్గొన్నారు.

## చెరువుల అభివృద్ధికి ప్రత్యేక కృషి : ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్‌రెడ్డి



బండచెరువును పరిశీలిస్తున్న మల్కాజిగిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్‌రెడ్డి

**నేరెడ్‌మెట్ డిసెంబర్27 ప్రభాతవార్త:** మల్కాజిగిరి నియోజకవర్గ పరిధిలోని చెరువుల అభివృద్ధికి ప్రత్యేక చర్యలు తీసుకుంటానని ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్‌రెడ్డి పేర్కొన్నారు. బుధవారం నియోజకవర్గ పరిధిలోని బండచెరువు, రామక్రిష్ణ పురం చెరువులను ఇగిరిగేషన్ అధికారులతో కలసి సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రామక్రిష్ణపురం, బండచెరువులను పూర్తిస్థాయిలో అభివృద్ధి చేసి సుందరీకరణ చేస్తామన్నారు. ప్రత్యేక నిధులు కేటాయించి త్వరితగతిన పూర్తి చేస్తామన్నారు. చెరువులో ఎటువంటి చెత్తా చెదారం లేకుండా శుభ్రం చేయాలని అధికారులను ఆదేశించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇరిగేషన్ డీఇ పవన్, హెచ్ఎండీఏ ఏఇ శివారెడ్డి, డిప్యూటీ ఎమ్మార్వో రాజేందర్, సైదిరెడ్డి, సర్వేయర్ యాదగిరి, టౌన్‌ప్లానింగ్ ఏసిపి శ్రీనివాస్ యాదవ్, ఇంజనీరింగ్ ఈఈ లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

## ఆరు గ్యారంటీలను కాంగ్రెస్ తూచ తప్పకుండా అమలు చేయాలి: శంకర్‌రెడ్డి



సమావేశంలో మాట్లాడుతున్న కొలన్ శంకర్‌రెడ్డి

**సరూర్‌నగర్, డిసెంబర్ 27 ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్రంలో తొలిసారి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ గత బిఆర్ఎస్ ప్రభుత్వం మాదిరిగా కాకుండా ప్రజాస్వామ్యబద్ధంగా పాలన అందించి ఎన్నికల్లో ప్రకటించిన ఆరు గ్యారంటీలను తూచ తప్పకుండా అమలు చేయాలని బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు, సింగిల్‌విండో మాజీ చైర్మన్ కొలన్ శంకర్‌రెడ్డి డిమాండ్ చేశారు. బడంగ్‌పేట్‌లో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ తొమ్మిదేళ్ళకు పైగా అధికారంలో ఉన్న బిఆర్ఎస్ చేసిన తప్పిదనాలు చేయకుండా ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా పథకాలను అమలు చేయాలన్నారు. ఇటీవల జరిగిన ఎన్నికల్లో మహేశ్వరం నియోజకవర్గంలో తొలిసారిగా బిఆర్ఎస్ అధికారంలోకి వచ్చినప్పటికీ నైతిక విజయం మాత్రం బిజెపిదేనన్నారు. బిజెపి శ్రేణులు కంకణబద్ధులై పోరాడడంతో పార్టీ 2వ స్థానంలో నిలిచిందనీ వచ్చే అన్ని ఎన్నికల్లో మరింత పటిమ చూపి విజయం దిశగా దూసుకుపోతామని స్పష్టం చేశారు. గురువారం కొంగర కలాన్‌లో బిజెపి పార్లమెంట్ ఎన్నికల సన్నాహక సమావేశం జరుగుతుందనీ దీనికి పార్టీ అగ్రనేత, కేంద్ర హోం మంత్రి అమిత్ షా హాజరవుతున్నారని శంకర్‌రెడ్డి వెల్లడించారు.

## అల్మాస్‌గూడలో ఘనంగా అయ్యప్ప పూజ



పడి పూజకు హాజరైన మేయర్ పారిజాత, కార్పొరేటర్లు

**సరూర్‌నగర్, డిసెంబర్ 27 ప్రభాతవార్త:** బడంగ్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్ లోని అల్మాస్‌గూడలో బుధవారం అయ్యప్ప స్వామి పడి పూజ ఘనంగా జరిగింది. స్థానిక 2వ డివిజన్ కార్పొరేటర్ జెనిగె పద్మ అయిలయ్య యాదవ్ నివాసంలో వారి కుమారుడు జెనిగె వినయ్ యాదవ్ కన్నె స్వామి పడి పూజ ను నిర్వహించారు. ఈ పడి పూజకు మేయర్ చిగిరింత పారిజాత నర్సింహా రెడ్డి, కార్పొరేటర్లు సంరెడ్డి స్వప్న వెంకట్‌రెడ్డి, బోయపల్లి దీపిక శేఖర్‌రెడ్డి, ముత్యాల లలిత కృష్ణ, గౌర రమాదేవి శ్రీనివాస్, నిమ్మల సునీత శ్రీకాంత్ గౌడ్, గడ్డం లక్ష్మారెడ్డి, తోట శ్రీధర్‌రెడ్డిలతో పాటు బోయపల్లి రాఘవేందర్ రెడ్డి తదితరులు హాజరయ్యారు.

## ఉప్పల్‌లో ఘనంగా అయ్యప్ప పడిపూజ



అయ్యప్ప మహాపడిపూజలో పాల్గొన్న ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి, కార్పొరేటర్ గీత

**ఉప్పల్, డిసెంబరు 27 ప్రభాతవార్త :** ఉప్పల్ బాలాజీ ఎన్‌క్లేవ్‌లో బుధవారం అయ్యప్ప మహాపడి పూజ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అయ్యప్ప గురుస్వామి వేణుగోపాల్‌రెడ్డి ఆధ్వర్యంలో జరిగిన పూజ కార్యక్రమానికి ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి, కార్పొరేటర్ బన్నాల గీత తదితరులు పాల్గొన్నారు. అనంతరం వారు మాట్లాడుతూ అయ్యప్ప పూజలతో భక్తి శ్రద్దలతో నిర్వహించడం అభినందనీయమన్నారు. అయ్యప్ప భక్తులకు తగు చేయూత అందిస్తున్నామన్నారు. ఈ సందర్భంగా అయ్యప్ప నామస్మరణతో ఈ ప్రాంతం మారుమ్రోగింది. అనంతరం అన్నదానం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నేతలు బన్నాల ప్రవీణ్, కొండల్‌రెడ్డి, కె.జగన్, కాలనీ నేతలు ఓంకార్‌సింగ్, రమణ, సాయి తదితరులు పాల్గొన్నారు.



కాంగ్రెస్ ప్రజా పాలనలో భాగంగా ప్రభుత్వ గ్యారంటీల అమలు కోసం తీసుకునే నిర్వహించే వార్డు సభలు, దరఖాస్తుల స్వీకరణపై బడంగ్‌పేట్ కార్పొరేషన్ సిబ్బందికి దిశానిర్దేశనం చేస్తున్న మేయర్ చిగిరింత పారిజాత నర్సింహారెడ్డి (సరూర్‌నగర్, ప్రభాతవార్త)